


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 227 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 25 డిసెంబర్ 2025 | వెల : 4/-


# మళ్లీ అధికారంలోకి కేసీఆర్‌ను రానివ్వం

**కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీది నుంచి చెబుతున్నానని సవాల్**

**బీఆర్ఎస్ గతం కాంగ్రెస్ భవిష్యత్తు అన్న రేవంత్ రెడ్డి**



- నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం
- కేసీఆర్ నన్ను జైలుకు పంపించి నా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని వ్యాఖ్య
- 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 80కి పైగా సీట్లు సాధిస్తుంది
- నియోజకవర్గాల పునర్విభజన జరిగి 153 అయితే 100కు పైగా స్థానాలు గెలుస్తాం
- పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

**నారాయణపేట్**

పదేళ్లలో పాలమూరు ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని.. ఇక్కడి నుంచి ఎంపీగా నెగ్గి కూడా కేసీఆర్ ఈ ప్రాంతాన్ని ఎండబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం సాయంత్రం కోస్గిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ కీలక నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతనంగా ఎన్నికైన సర్పంచు,ఉప సర్పంచు, వార్డుసభ్యులు ప్రజల ఆశలను వమ్ముచేయకుండా పని చేయాలి. గాందీ కలలు గన్నట్టు గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి చిహ్నాం. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్దానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎన్నికలు పూర్తి అయ్యాయి ఇక రాజకీయాలు వద్దు అభివృద్ధి ద్యేయంగా పార్టీలకు అతీతంగా పని చేయాలి. చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టాలి గ్రామల్లో కక్షలు పెంచుకోవద్దు. నాకు వచ్చిన ఈ అవకాశం మీ అభివృద్ధికే.. రాష్ట్రం లోని 12706 గ్రామపంచాయితీలకు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద నిదులు ఇస్తాం. చిన్న పంచాయితీలకు - మిగతా3లో



## భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ

- దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది
- గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే
- శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది
- శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి.

# బీఆర్ఎస్ దెబ్బకు రేవంత్‌రెడ్డి ఎన్నికలంటెనే వణుకుతున్నడు

**బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

- కారు గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేల స్థానాల్లో గెలిచాం
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే రేవంత్ రెడ్డికి వణుకు
- పంచాయతీ ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి ప్రచారం చేశారు
- 90 శాతం వరకు గెలవాల్సిన అధికార పార్టీ 64 శాతమే గెలిచింది



**నర్సాపూర్**

గుర్తు లేని సర్పంచ్ ఎన్నికల్లోనే 4 వేలకు పైగా స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడితే ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేస్తారనే భయం కాంగ్రెస్ పార్టీని పట్టుకుందని అన్నారు. ఎన్నికలు పెట్టాలంటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజగజ వణుకుతున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన - మిగతా3లో

## ‘మహా’ సంచలనం.. 20 ఏళ్లకు కలసిన ‘ఠాక్రేలు’



- ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం
- ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు
- ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యం

## రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి



- త్వరలో అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ సేవలు
- ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది
- అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది.
- మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై బిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది.
- ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి



## కొత్త సర్పంచ్‌లకు తీపి కబురు

- గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు
- సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తామన్న సీఎం రేవంత్
- పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటన
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ
- పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి

## ‘జీరో’ పాఠశాలలు తాత్కాలికంగా

# మూసివేత

- ఈసారి 1,400కు పైగా బడులను యూడైస్ లెక్కల్లో చూపరు
- పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం
- విద్యార్థులు లేని ‘జీరో’ పాఠశాలలపై తెలంగాణ కీలక నిర్ణయం
- ఈ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్న పాఠశాల విద్యాశాఖ
- ఒక్క విద్యార్థి లేని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో తెలంగాణ
- 1,441 పాఠశాలలను తాత్కాలికంగా మూసివేసిన విద్యా శాఖ
- ఆయా ప్రాంతాల్లో తల్లిదండ్రులు కోరితే తెరవడానికి సిద్ధమన్న విద్యాశాఖ




**హైదరాబాద్**

రాష్ట్రంలో విద్యార్థులు ఒక్కరూ లేని ‘జీరో’ ప్రభుత్వ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. వాటిని ఈ విద్యా సంవత్సరం(2025–26) నుంచి ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం(యూడైస్) గణాంకాల్లో చూపించరు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ పాఠశాలల్లో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. 2024–25 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2,245 జీరో పాఠశాలలున్నాయి. పాఠశాల విద్యాశాఖ - మిగతా3లో



# ఆకాశమే హద్దు

- ఇస్రో ‘బాహుబలి’ ఘనవిజయం!
- అంతరిక్షం నుంచే నేరుగా 5జీ!
- నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్
- అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్
- ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత
- తర్వాత విజయవంతంగా ప్రయోగం

# ఆకాశమే హద్దు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. తన అత్యంత శక్తిమంతమైన 'బాహుబలి' రాకెట్ ఎల్వీఎం3-వీ6 ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూబర్డ్ 6' (దీశ్రీబవదీఱతీస 6) ఉపగ్రహాన్ని బుధవారం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరిగిన ఈ ప్రయోగం భారతీయ అంతరిక్ష రంగ చరిత్రలో అతిపెద్ద వాణిజ్య విజయంగా నిలిచిపోయింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో' ఈరోజు (2025, డిసెంబర్ 24) ప్రయోగించిన 'బ్లూబర్డ్ బ్లాక్-2' ఉపగ్రహం టెలికాం రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది. సాధారణంగా మనం వాడే ఇంటర్నెట్ కోసం ప్రత్యేకమైన డిష్‌లు లేదా శాటిలైట్ ఫోన్‌లు అవసరమవుతాయి. కానీ, 'బ్లూబర్డ్ బ్లాక్-2' సాంకేతికతతో ఎటువంటి అదనపు పరికరాలు లేకుండానే మన సాధారణ 4జీ/5జీ స్మార్ట్‌ఫోన్‌లకు నేరుగా బ్రాడ్‌బ్యాండ్ సిగ్నల్స్ అందుతాయి. ఇది మొబైల్ కనెక్టివిటీలో ఒక అద్భుతమైన మార్పును తీసుకురానుంది.



**మారుమూల ప్రాంతాలకు డిజిటల్ వెలుగులు**

భారతదేశంలోని పలు గ్రామీణ, అటవీ, కొండ ప్రాంతాల్లో ఇప్పటికీ మొబైల్ టవర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ 'డిజిటల్ డివైడ్'ను శాశ్వతంగా పరిష్కరించనుంది. భౌగోళిక అడ్డంకులు ఏమి ఉన్నా, అంతరిక్షం నుండి వచ్చే సిగ్నల్స్ ప్రతి మారుమూల గ్రామానికి చేరువవుతాయి. దీనివల్ల ఆ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రోగులకు టెలిమెడిసిన్, రైతులకు ఈ-గవర్నెన్స్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

అమెరికాకు చెందిన 'ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్' రూపొందించిన ఈ ఉపగ్రహం ప్రత్యేకత ఏంటంటే.. దీనివల్ల ఎలాంటి అదనపు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచి 4+/5+ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి. ఈ ప్రయోగంలో ఒక ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. ముందుగా ఉదయం 8:54 గంటలకే రాకెట్ బయలుదేరాల్సి ఉంది. కానీ రాకెట్ వెళ్లే మార్గంలో అంతరిక్ష వ్యర్థాలు, లేదా ఇతర ఉపగ్రహాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇస్రో, కచ్చితమైన సమయ పాలనతో ప్రయోగాన్ని 90 సెకన్ల పాటు ఆలస్యం చేసి, 8:55 గంటల 30 సెకన్లకు ప్రయోగించింది. తద్వారా పెను ప్రమాదాన్ని నివారించి విజయాన్ని అందుకుంది.

ప్రయోగం విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ.. "ఎల్వీఎం3 రాకెట్ తన అద్భుతమైన ట్రాక్ రికార్డును మరోసారి నిరూపించుకుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ రాకెట్లలో ఇదొకటని నిరూపితమైంది" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇస్రో చేపట్టిన మూడవ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ కావడం విశేషం.

**విపత్తు సమయాల్లో..**

ఎక్కడైనా వరదలు, భూకంపాలు లేదా తుఫానులు సంభవించినప్పుడు భూమిపై ఉండే మొబైల్ టవర్లు కూలిపోవడం చూస్తుంటాం. అటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి, రెస్క్యూ ఆపరేషన్లు అసాధ్యమవుతుంటాయి. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' అటువంటి సమయాల్లో ఆపద్బాంధవునిలా పనిచేస్తుంది. భూ నెట్‌వర్క్‌లతో సంబంధం లేకుండా నేరుగా ఉపగ్రహం నుండి సిగ్నల్స్‌ను అందిస్తుంది. తద్వారా సహాయక చర్యలు వేగవంతం అవుతాయి. బాధితుల ప్రాణాలను కాపాడటానికి అవకాశం మెరుగుపడుతుంది.

**'నో సిగ్నల్ లాస్'..**

మనం ప్రయాణాల్లో ఉన్నప్పుడు లేదా అడవుల గుండా వెళ్తున్నప్పుడు తరచుగా కాల్ డ్రాప్స్ లేదా డేటా సిగ్నల్ కోల్పోతుంటాం. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' ప్రవేశపెడుతున్న 'నో సిగ్నల్ లాస్' ఫీచర్ దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. మనం ఎక్కడ ఉన్నా, ఏ వాతావరణ పరిస్థితుల్లో ఉన్నా స్థిరమైన, హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుతుంది. ఫలితంగా డెడ్ జోన్‌లు అనే మాటే ఉండదు. నిరంతరాయంగా డేటా ప్రసారం అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం.

**గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో..**

ఈ మిషన్ అంతరిక్ష రంగంలో భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతుంది. బ్లూబర్డ్ ఉపగ్రహాలను ఇస్రో తన బాహుబలి రాకెట్ ఎల్వీఎం3 ద్వారా ప్రయోగించడం ద్వారా, అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్‌లో భారత్ తిరుగులేని శక్తిగా ఎదగనుంది. ఇది న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) వంటి సంస్థలకు మరిన్ని విదేశీ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడానికి దోహదపడుతుంది.

**భవిష్యత్ డిజిటల్ విప్లవానికి పునాది**

బ్లూబర్డ్ బ్లాక్-2 ప్రయోగం రాబోయే రోజుల్లో 'కనెక్టెడ్ వరల్డ్' కలలను నిజం చేయనుంది. ప్రతి ఒక్కరికీ, ప్రతి చోటా ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఇది కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదు.. సామాజిక, ఆర్థిక విప్లవం. ప్రపంచ డిజిటల్ మ్యాప్‌లో భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపనుంది. అలాగే దేశంలోని సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ఉపగ్రహం కీలక పాత్ర పోషించనుంది.

# 'మహా' సంచలనం.. 20 ఏళ్లకు కలసిన 'ఠాక్రేలు'

**ముంబై:** సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం కనిపించింది. విభేదాలతో విడిపోయిన ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే మళ్లీ ఒక్కటయ్యారు. నేడు (బుధవారం) జరిగిన ఒక భారీ బహిరంగ సభలో ఇద్దరూ కలసి పాల్గొన్నారు. జనవరి 15న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన (ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు.



**కుటుంబ సభ్యుల సమక్షంలో..**

ముంబైలోని ఒక వేదికపై ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం పెల్లుబికింది. ఈ కలయికను ఉద్దేశించి సీనియర్ నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, దీనిని ఒక శుభప్రదమైన ప్రారంభంగా అభివర్ణించారు. ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యమని ఆయన అన్నారు.

**వారసత్వ పోరాటమే స్ఫూర్తి**

ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు. తమ తాత ప్రబోధన్‌కర్ ఠాక్రే, తండ్రి బాలాసాహెబ్ ఠాక్రేల ఆశయాల గురించి గుర్తు చేసుకుంటూ, తాము ఇక్కడ కేవలం ఇద్దరు వ్యక్తులుగా కాకుండా ఠాక్రే సోదరులుగా నిలుచున్నామని అన్నారు. శివసేన స్థాపించి 60 ఏళ్లు అవుతున్న తరుణంలో, మరాఠీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**ముంబై రక్షణే పరమావధి**

మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రత్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ.. కొందరు నేతలు ముంబైని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము విడిపోయి పోరాడితే అది ఇక్కడి అమరవీరులకు చేసే అవమానమవుతుందన్నారు. రాజ్ ఠాక్రే తన ప్రసంగంలో సంఘీభావం చాటారు. వ్యక్తిగత అపార్థాల కన్నా మహారాష్ట్ర గౌరవమే గొప్పదన్నారు. సీట్ల పంపకాల కంటే ముంబై ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నాసిక్ వంటి ఇతర కార్పొరేషన్లలో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని అన్నారు. కాగా ఈ పొత్తు ద్వారా ముంబై పీఠాన్ని దక్కించుకుంటామని రాజ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు.

# విజయ్‌తో రాహుల్'.. సీక్రెట్ వెల్లడించిన టీవీకే నేత

**చెన్నై:** తమిళనాడు రాజకీయ రంగస్థలంపై సరికొత్త సమీకరణలు మొదలయ్యాయి. దళపతి విజయ్ తన 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీతో ప్రజల్లోకి దూసుకుపోతుంటే, జాతీయ నేత రాహుల్ గాంధీ ఆయనకు సంఘీభావం తెలపడం సంచలనంగా మారింది. ఆమధ్య కరూర్‌లో జరిగిన విషాదకర ఘటన తర్వాత విజయ్ తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో, రాహుల్ ఆయనకు స్వయంగా ఫోన్ చేసి, మద్దతు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఆ ఫోన్ కాల్ వెనుక అసలు కథ..**

తాజాగా కన్యాకుమారిలో జరిగిన ఒక కార్యక్రమంలో టీవీకే నేత ఆధవ్ అర్జున ఒక ఫోన్ కాల్ రహస్యాన్ని బయటపెట్టారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ మానసిక వేదనలో ఉన్నప్పుడు, ఆయనకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన తెలిపారు. 'బ్రదర్.. నేను ఎల్లప్పుడూ నీకు తోడుగా ఉంటాను, దేనికీ చింతించకు' అంటూ ఫోన్‌లో రాహుల్ అన్నారని ఆధవ్ అర్జున తెలిపారు. ఈ భరోసా వెనుక ఉన్నది కేవలం వారి వ్యక్తిగత స్నేహం మాత్రమే కాదని, లోతైన రాజకీయ వ్యూహం ఉందనే చర్చ సర్వత్రా మొదలైంది. అయితే ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఇలా నేరుగా విజయ్‌కు మద్దతు పలకడం అధికార పక్షానికి మింగుడు పడటం లేదు.



**డీఎంకేకు ఇది 'ప్లాన్ బి' హెచ్చరికా?**

తమిళనాడులో దశాబ్దాలుగా డీఎంకే నీడలో జూనియర్ భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్, ఇప్పుడు తన వ్యూహాన్ని మారుస్తోందా? అన్న అనుమానాలు ఇప్పుడు విశ్లేషకుల్లో మొదలయ్యాయి. అయితే రాహుల్ గాంధీ, విజయ్ మధ్య ఉన్న బంధం ఈనాటిది కాదు. 2009లోనే విజయ్‌కు యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించాలని రాహుల్ భావించారు. ఇప్పుడు విజయ్ సొంత పార్టీ పెట్టడంతో, రాహుల్ ఆయనకు అండగా నిలవడం ద్వారా డీఎంకేపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇది భవిష్యత్తులో డీఎంకేకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది.

**బహిర్గతమైన అసహనం**

విజయ్ పార్టీ కార్యక్రమాలకు పెరుగుతున్న ఆదరణ చూసి డీఎంకే ఇప్పటికే అప్రమత్తమైంది. అరుమనైలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చివరి నిమిషంలో గైర్హాజరు కావడం వెనుక డీఎంకే ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు సీనియర్ రాజకీయ నేతలు కూడా విజయ్ వైపు మొగ్గు చూపుతుండటం విశేషం. 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న సెంగుట్టయ్యన్ వంటి వారు విజయ్‌కు మద్దతుగా నిలవడం చూస్తుంటే భవిష్యత్తులో టీవీకే ఒక బలమైన శక్తిగా ఎదగబోతోందనే సంకేతాలు వెలువడుతున్నాయి.

**2026 సమరానికి నాంది**

2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాహుల్-విజయ్ దోస్తీ తమిళనాడులో కొత్త కూటములకు బాటలు వేసేలా ఉంది. ఒకవేళ కాంగ్రెస్ తన మద్దతును విజయ్ వైపు మళ్లిస్తే, రాష్ట్రంలో దశాబ్దాల రాజకీయ చరిత్ర మారిపోతుంది. 1967లో కోల్పోయిన వైభవాన్ని తిరిగి సాధించాలనే కాంగ్రెస్ ఆశలకు విజయ్ ఒక వేదికగా మారతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ



భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది



దిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు "నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి" అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. "నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి



**న్యూఢిల్లీ:** రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు విమానయాన మంత్రిత్వ శాఖ బుధవారం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు (ఎన్వోసీ) మంజూరు చేసింది. దీంతో ఈ రెండు విమాన యాన సంస్థలతో పాటు ఇప్పటికే ఎన్వోసీ పొందిన శంఖ్ ఎయిర్ కూడా కొత్త ఏడాది నుంచి సేవలు ప్రారంభించనున్నాయి. పౌర విమానయాన మంత్రి కే రామ్మోహన్ నాయుడు ఈ విషయాన్ని బుధవారం వెల్లడించారు. 'భారత విమానయాన రంగంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తున్న కొత్త విమానయాన సంస్థలు శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌ల బృందాలను గత వారం రోజులుగా కలవడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి ఎన్వోసీ పొందింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా ఈ వారం ఎన్వోసీలు అందుకున్నాయి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది. అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది. ఈ రెండితోపాటు ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా 2026లో తొలుత దేశీయంగా విమానాలు నడిపేందుకు సిద్ధమయ్యాయి. మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై బిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది. దీంతో ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి. అయితే ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల దేశీయ విమానయాన మార్కెట్ వాటా 90 శాతానికి పైగా ఉన్నది.

## తప్పతాగి రైలుపట్టాలపై ఆటో నిలిపి.. వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం



**ఇంటర్నెట్ డెస్క్:** కేరళలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని గమనించిన లోకోపైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. తిరువనంతపురంలోని అకతుమురి హాల్ట్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10.10 గంటలకు అకతుమురి హాల్ట్ స్టేషన్‌ను వందేభారత్ రైలు దాటుతున్న సమయంలో రైల్వే ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని లోకోపైలట్ గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేకులు వేసి, రైలును ఆపివేశారు అయితే రైలు వేగంగా వస్తున్నందువల్ల ఆటోను ఢీకొనింది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు ఆటోను పట్టాలపై నుంచి తొలగించారు. ట్రాక్ భద్రతను నిర్ధరించిన అనంతరం రాత్రి 11.15 గంటలకు వందే భారత్ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. సుధి అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో తన ఆటోను పట్టాలపై నిలిపివేసి, అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అతడిని అరెస్టు చేసి, విచారిస్తున్నామన్నారు.

# బస్ షెల్టర్ లేక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

**కుక్కలకి నిలయంగా మారిన నామమాత్రపు షెల్టర్..**
**మహిళలు,వృద్ధులు,విద్యార్థులు బహిరంగ ప్రదేశాల్లో బస్ కోసం ఎదురుచూపు..**



**చెన్నూర్,డిసెంబర్24(సూర్యరేఖ)**భీమారం ప్రధాన బస్టాండ్‌లో సరైన షెల్టర్ సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలు మండిపోతున్నా వర్షాలు కురుస్తున్నా ప్రయాణికులు బహిరంగ ప్రదేశాల్లోనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది.బస్టాండ్‌లో షెల్టర్ లేకపోవడంతో వృద్ధులు,మహిళలు,చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో ప్రయాణికులు తడిసి ముద్దవుతుండగా ఎండాకాలంలో వేడి తట్టుకోలేక అస్వస్థతకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. భీమారం గ్రామంలోని నామమాత్రపు బస్ షెల్టర్ కుక్కలకి నిలయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు భయం భయంగా నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.బస్ షెల్టర్‌లో ఎప్పుడూ కుక్కలు పడుకొని ఉండటం,ఒక్కసారిగా మొరగడం వల్ల మహిలు, వృద్ధులు,చిన్నపిల్లలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొందరు ప్రయాణికులు నామమాత్రపు షెల్టర్‌లోకి వెళ్లేందుకు కూడా భయపడుతూ బయటే నిలబడాల్సి వస్తోంది. ప్రయాణికులు మాట్లాడుతూ…"ఇది ముఖ్యమైన బస్టాండ్ అయినా ఇప్పటివరకు కనీస వసతులు కల్పించకపోవడం దురదృష్టకరం.. బస్సులు ఆలస్యంగా వచ్చినప్పుడు షెల్టర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాం"అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి వెంటనే బస్టాండ్ లో షెల్టర్ ఏర్పాటు చేయాలని తాగునీరు కూర్చునే సదుపాయాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు త్వరగా చర్యలు తీసుకుంటే ప్రయాణికుల కష్టాలు తీరుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి నెమలి అనిల్ కుమార్ భరోసా..



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** గత రెండు రోజుల క్రితం మీర్ పేట్ హెచ్.బికాలనీ డివిజన్ కు చెందిన జి.బాపూజీ (వేణు20)అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందాడు.చిన్న వయసులోనే తండ్రి చనిపోయి కుటుంబానికి బాసటగా నిలిచినా వేణు మరణంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.విషయం తెలుసుకున్న గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బాపూజీ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.బాపూజీ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని,మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ బల్దియాకాలనీలో గల మున్సిపల్ క్రీడాప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి101వ జయంతి,రాజేందర్ కుమార్ డిగన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లో 2రోజు లపాటు జరిగే క్రికెట్ పోటీల వేడుకలకు ముఖ్య అతిధిలుగా బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ క్రాంతికిరణ్ అతిధిలుగా ప్రముఖ సాంగ సేవకులు బాలప్రసాద్ తివారీ,కార్పొరేటర్ లాల్సింగ్ జీ,దేవర వంశీ,ఉదయ్ కుమార్ పురాణం డిజిన్,కిషన్ డిజిన్,ప్రవీణ్ బంగీడి,ఉదయ్ కుమార్,కట్టా నర్సింగ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బోహిని దర్శన్ మాట్లాడుతూ…దేశం కోసం అటల్ బిహారీ వాజపేయి చేసిన సేవలు వెల కట్ట లేనివని,ప్రపంచ గుర్తించిన వ్యక్తి వాజపేయి అని కొనియాడారు. క్రీడలు మానసిక,శారీరక దృఢత్వానికి,ముఖ్యంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో కార్వాన్ నియోజకవర్గంతో పాటు పరిసర పరిధిలోని డివిజన్ల యందలి క్రికెట్ క్రీడాకారులు,పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు.విజేతలకు ట్రోఫీలను,జ్ఞాపికలను అందజేసి శాలువాలతో సత్కరించడం జరుగుతోందని తెలిపారు.ఈ వేడుకల్లో ప్రముఖులు సంజయ్ గణతే,వెంకటేష్ సాగర్,నట్రాజ్ నామ్ధారి,శ్రీకాంత్ సాగర్,రాధాకృష్ణ యాదవ్,సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్లను పలకరించని బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**కొల్చారం,డిసెంబర్24(సూర్యరేఖ)** నూతనంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు మమ్మల్ని పలకరించకుండా గెలిచిన వారిని మాత్రమే సన్మానాలకు,కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గెలిచిన వారిని మాత్రమే తీసుకువెళ్లాలని ఓడిపోయిన వార్డు మెంబర్లు నారాజు అవుతున్నారని వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు వారి ఆవేదన వ్యక్తం చేశారు.మేము పార్టీ గురించి ఎంతో కష్టపడి చేసిన పని కూడా ఫలితం లేకుండా పోయిందని,మమ్మల్ని గుర్తించకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ పెద్దలు కనీసం పలకరించిన పాపాన పోలేదని,వారి గెలుపు కోసం ఎంతో కృషి చేసిన మాకు ఫలితం లేకపోవడంతో, కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఓడిపోయిన వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కండువాల వైపు మొగ్గు చూపుతున్నారని స్థానిక సమాచారం.

## విద్య ద్వారా సమూల మార్పులు..

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..**
**మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**



**మెదక్,డిసెంబర్24(సూర్యరేఖ)**విద్య ద్వారానే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు.ఈ సందరేగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ… ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు.అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా17లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని,కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల కరెంటు,సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నై అన్నారు.పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ నిరుపేదలకు,పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,తూప్రాన్ ఆర్టీవో జయచంద్ర, తాహసిల్దార్ ఆర్ఐ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెల 27,28వ తేదిలలో విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో విద్యాశ్రీ ఎక్స్పో 2025ఎగ్జిబిషన్



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27,28వ తేదిల్లో రెండు రోజులపాటు విద్యాశ్రీ ఎక్స్పో 2025 ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతోందని పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ వేరా తెలిపారు.ఈ సందర్భంగా విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ వేరా మాట్లాడుతూ…తమ పాఠశాలలో1వ తరగతి నుంచి10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వారి వారి పాఠ్యములైన గణితం,సైన్సు,సాంఘిక శాస్త్రం,టెక్నాలజీ పాఠ్యాంశాలకు సంబంధించిన వాటిని పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా శ్యామ్ వేరా ఆధ్వర్యంలో నిర్వహించు ఎగ్జిబిషన్ లో ప్రదర్శనచడం జరుగుతోందని పేర్కొన్నారు.బతుకమ్మ ఆటపాటల సంబరాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు,అతిథులుగా జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ గోషామహల్ పోలీస్ డివిజన్ ఏసిపి సుదర్శన్ కుల్సుంపురా ఇన్స్పెక్టర్ మహేష్,తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## క్రికెట్ పోటీలో ఇంద్రాణి మహావిద్యాలయ విద్యార్థుల జట్టు ఘనవిజయం



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ ఇమాంపురా ప్రాంతంలోని ఇంద్రాణి మహావిద్యాలయ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఓడి ఇంద్రాణి అశోక్ కుమార్ సూచనల మేరకు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మృధరి మిథిలేష్ కుమార్ ఆదేశాలతో జియాగూడ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి101వ జయంతి,రాజేందర్ కుమార్ డిగన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలలో స్పోర్ట్స్ కన్వీనర్ ప్రియాంశు శ్రీవాస్తవ్ నేతృత్వంలో ఇంద్రాణి మహావిద్యాలయ జట్టు పాల్గొన్నారు.ఈ పోటీల్లో శ్లోక పాఠశాల విద్యార్థులపై ఇంద్రాణి మహావిద్యాలయ పాఠశాల విద్యార్థుల జట్టు విజయం సాధించారు.జట్టు విజేతలకు కార్పొరేటర్ బొహిని దర్శన్ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు.జట్టులో విద్యార్థులు ఎస్.పవన్, విశేష్ నాగర్కర్,మైథారి అఖిల్,భాగ్యకర్ సుమిత్,మైలారం పవన్ కుమార్ బైద్ లక్ష్ సింగ్,కౌలే విరాట్ ఎస్.మనీష్ తిలేకర్ విష్ణు,భాను,సంజయ్,లు పాల్గొన్నారు.

## యేసు ప్రభువు జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం



**మిత్రకృష్ణ**

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్24 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ కాలనిలో గల ఫన్వాలీ చిన్నారుల పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సంఘ సేవకులు,మిత్ర అసోసియేట్ ఛైర్మెన్ ఉమ్మడి రాష్ట్రఎస్సి సేల్ మాజీ చైర్మన్కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)పాల్గొని ప్రత్యేక క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించి,కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు.ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ…ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనదన్నారు. దయ సేవాగుణం క్షమాగుణం కలిగిన యేసు ప్రభువు జీవితం అందరికీ స్ఫూర్తి దాయకంఅని,లోకాన్ని సన్మార్గంలో నడపడంలో యేసు ప్రభువు చూపిన సన్మార్గం ఎంతో ఆచరనీయమైనదని మిత్రకృష్ణ అన్నారు.

# రూ.75 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




### కార్పొరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి

**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** నాచారం,మల్లాపూర్ డివిజన్ బార్డర్లలో రూ.75 లక్షల అభివృద్ధి పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్,మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,లతో కలిసి పనులను బుధవారం ప్రారంభించారు.బాబానగర్,హనుమాన్ నగర్ లో 40 లక్షల భూగర్భ డ్రైనేజీ పనులకు,బాబానగర్ లోని పలు ప్రాంతాలలో రూ.35 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటివరకు మల్లాపూర్ డివిజన్లో ఉన్నటువంటి బాబానగర్,దుర్గానగర్ లో నాచారం డివిజన్లోకి వచ్చాయని,ఇక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి నాచారం, మల్లాపూర్ కార్పొరేటర్లకు స్థానిక ప్రజలు శాలువాలు పూలదండలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీమ్ సతీష్,ఏ.ఈ. సిరాజ్,ఇంజనీరింగ్ డి.ఈ.రూప ఏ.ఈ.స్రవంతి బాబానగర్ హనుమాన్ నగర్, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని సొమ్మును మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం ద్వారా తిరిగి పొందవచ్చు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్24(సూర్యరేఖ)** "మీ డబ్బు- మీ హక్కు"కార్యక్రమం ద్వారా బ్యాంకులు,భీమా సంస్థలు,పోస్ట్ ఆఫీసులలో ఖాతాలు కలిగి క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం చేతన్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం అపర్ణరెడ్డి,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రశాంత్,ఎడిసిసి ఏజీఎం రవికిషోర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కిరణ్ కుమార్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం,జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి రాజేశ్వరి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతిలతో కలిసి ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను సమర్థవంతంగా త్వరగా పరిష్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...10 సంవత్సరాలు దాటి ఖాతాలలో నిలువ ఉండి వినియోగించని నగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ లో జమ చేయడం జరుగుతుందని,ఇట్టి క్లెయిమ్ చేయని నగదుకు సంబంధించి ఎవరైనా సంబంధిత బ్యాంకులో కె.వై.సి. డాక్యుమెంట్ ఇతర సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించడం ద్వారా నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు. అన్ క్లెయిమ్ నగదు సంబంధిత వివరాలను బ్యాంకుకు వెళ్లి/రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఉద్గం (యుడిజిఏఎం) పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.ఈ విషయమై గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత ద్వారా వయోజనులకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మొబైల్ ఫోన్లలో అవాంఛిత లింకుల ద్వారా సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఓ.టి.పి.ఎవరికీ చెప్పవద్దని అత్యాశ అమాయకత్వం ద్వారానే డబ్బులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని 475 ఖాతాలకు సంబంధించి 2 కోట్ల 88 లక్షల రూపాయల క్లెయిమ్ సొమ్మును సెటిల్ చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లాలోని కొన్ని అన్ క్లెయిమ్ ఖాతాల నుంచి సెటిల్ అయిన ఖాతాలకు సంబంధించిన చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం




కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్లోని అన్ని కాలనీల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులతో కలిసి డివిజన్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రస్తుతం కొనసాగుతున్న పనులు రాబోయే రోజుల్లో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాల కాలంలో రామంతపూర్ డివిజన్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ అనేక కీలక పనులు పూర్తిచేశామని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు,డ్రైనేజీ,త్రాగునీరు, శానిటేషన్ వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు.కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ. డివిజన్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని అయితే ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా ప్రమాదకర స్థితిలో ఉన్న కరెంట్ పోల్స్ సమస్యపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో,వాటిని అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని గమనించి,సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. నాగమణి,శానిటేషన్ డిఈ సాయితరుణ్,ఏ.ఎం.సి. పోచయ్య,వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్,విద్యుత్ శాఖ ఏ.ఈ.లావణ్య,ఆర్టికల్చర్ నరసింహ,స్ట్రీట్ లైట్ కృష్ణ,జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ శానిటేషన్ వాటర్ వర్క్స్,ఎంటమాలజీ,పోలీస్ శాఖ హార్టికల్చర్ తదితర అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పింఛన్ మంజూరు చెయ్యండయ్యా సారు..!




**నిజాంపేట,డిసెంబర్24 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన సాగర్,కు వికలాంగుల సర్టిఫికెట్ వచ్చి రెండు సంవత్సరాలపైగా అవుతున్న ఇప్పటివరకు సాగర్ కు వికలాంగుల పింఛన్ రావట్లేదని రోడ్డుపై పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నుండి ఇంతవరకు నూతన పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఇకనైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి వికలాంగులకు వ ృద్ధులకు నూతన పింఛన్లు మంజూరయ్యేలా చూడాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)**మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ బిక్షపతి తండ్రి దాకోలా మల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం తక్షణ సహాయం కింద రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత బాబు,ఉపసర్పంచ్ సూరరాములు, వార్డు సభ్యులునరేష్, సూర్యనాయక్,జైపాల్,పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్య నాయక్,పత్తి నాయక్,రాజునాయక్,లాలునాయక్, పార్శ మహిపాల్ రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి చేరిన తిప్పన గుళ్ల సర్పంచ్..



**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుళ్ల గ్రామ సర్పంచ్ మంగలిపల్లి మంజుల,రమేష్,లు బుధవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివ ృద్ధి పథకాలకు ఆకర్షితులై గ్రామాన్ని అభివ ృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రానున్న రోజుల్లో మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,అమర సేనారెడ్డి,రాజా కిషన్,నసీరుద్దీన్, రాజిరెడ్డి,వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్,రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గణపతి హెూమం..



**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోనికన్నె స్వామి పంజా శ్రీనివాస్ స్వగృహంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమ కార్యక్రమం చేపట్టారు. లోకకళ్యాణార్థం గ్రామస్తులందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి హెూమం చేపట్టామన్నారు.అయ్యప్ప స్వాములు 45రోజులు కటోర ఉపవాస దీక్షలు చేసి ఆ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఆలయానికి నేడు ఇరుముడితో శబరియాత్ర బయలుదేరుతామన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి ప్రదీప్ రెడ్డి,రామచంద్రం,వంశీ, మనోహర్,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కు ముస్తాబైన రాజేంద్రనగర్ లోని చర్చీలు







క్రిస్మస్ ఈవ్ లు,క్రీస్తు పుట్టుక నాటక ప్రదర్శనలు..

**రాజేంద్రనగర్,డిసెంబర్ 24 ()**క్రిస్మస్ వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చర్చీలు ముస్తాబయ్యాయి.గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి క్రైస్తవ సంఘాలు విశ్వాసులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.నెల రోజులుగా క్రైస్తవుల ఇళ్లలో క్రిస్మస్ క్యారెల్స్ ను నిర్వహించి యేసు క్రీస్తు జన్మించాడని చెబుతు పాటలు పాడి సంబరాలు చేసుకున్నారు.క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ కు ముందు మంగళవారం బుధవారాలలో చర్చీలలో క్రిస్మస్ ఈవ్ కార్యక్రమాలను నిర్వహించారు.క్రీస్తు పుట్టుక నాటకాన్ని ప్రదర్శించి,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఉప్పర్పల్లిలో నవయువ యవజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పామెన బీమ్ భారత్, పలుగుచెరువు మహేశ్,అనుమూల జాన్ పాల్,తో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. శివరాంపల్లిలోని చర్చిలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలలో రాజేంద్రనగర్ మండల పాస్టరమ్మల ఫెలోషిప్ కోశాధికారి సిస్టర్ ఫిబే బాబుజీ పాల్గొని బైబిల్ సందేశాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్,చర్చి పాస్టరమ్మ సిస్టర్ పద్మ ఇశ్రాయేల్,లు పాల్గొన్నారు.రాజేంద్రనగర్ మన్నా చర్చిలో క్రిస్మస్ ఈవ్ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. మహిళలు క్రీస్తు పుట్టుక నాటకం ప్రదర్శించారు.పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ బైబిల్ సందేశాలను అందచేశారు. సిస్టర్ సీహెచ్ ప్రభావతి ప్రార్థనలు చేశారు.

**-ప్రతిచర్చీలో నెల రోజులుగా సంబరాలు..**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రతి చర్చీలో నెల రోజులుగా సంబరాలు జరుగుతున్నాయి. క్రిస్మస్ క్యారెల్స్ నిర్వహించి లోక రక్షకుడు ఉదయించాడని చాటి చెప్పుతు సంబరాలు చేసుకుంటున్నారు. క్రిస్మస్ఈవ్ కార్యక్రమం నిర్వహించి క్రీస్తు పుట్టుక గురించి వివరిస్తున్నారు.నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో చర్చీలన్ని సందడిగా



మారాయి.క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.వివిధ చర్చీలలో జరిగిన క్రిస్మస్ సంబరాలలో పాస్టర్లు రెవరెండ్ పి.స్వర్ణ కుమార్,రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, రెవరెండ్ జేపీపాల్,రెవరెండ్ ఎం.విజయ్ కుమార్, రెవరెండ్ సీహెచ్ జాన్ వెస్లీ,రెవరెండ్ సామ్యూల్ రాజు,రెవరెండ్ ఎన్.రాజారాం,రెవరెండ్ పాల్ దేవరాజ్,రెవరెండ్ లీనా దేవదాస్,పాస్టర్ సీహెచ్ దీనకర్ తదితరులు పాల్గొన్నారు.

**-ప్రేమామయుడు యేసయ్య..**
**రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ**

యేసయ్య ప్రేమామయుడు అని జాషువా గుమ్మల్ల మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్ల అన్నారు.ప్రపంచానికి ప్రేమను పంచేవారిగా క్రైస్తవులు ఉండాలన్నారు. అందుకోసం యేసయ్య బోధించిన మార్గాన్ని ప్రతి ఒక్కరికి తెలియచేయాలని కోరారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

**తోటి వారికి యేసయ్య ప్రేమను పంచాలి..**
**రెవరెండ్ కె.సుందర్ పాల్,రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు**

యేసు క్రీస్తు ఈలోకానికి రక్షణ అందజేసి తన ప్రేమను ప్రజలందరికి పంచడానికి వచ్చాడు. క్రైస్తవులు కూడా తోటి వారికి తమ ప్రేమను పంచాలి.ఆపదలో ఉన్న వారిని అదుకునేటట్లు



ఉండాలి.అప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్నట్లు ఉంటుంది. క్రిస్మస్ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్రైస్తవ సంఘాలకు అందిస్తున్న చేయూత కార్యక్రమాలు బాగున్నాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ క్రైస్తవులకు అండగా నిలిచి అన్ని వేళలలో సహకరిస్తున్నారు.ఆయనకు ధన్యవాదాలు


**-ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్..**
**రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్,రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు**

ప్రపంచంలోని అన్ని దేశాలలో డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారు.క్రిస్మస్ పండుగ ప్రజలందరి పండుగ.సర్వలోకానికి వెలుగును పంచడానికే యేసు క్రీస్తు భూలోకంలో జన్మించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

**-దేశం కోసం,అన్ని వర్గాల ప్రజల కోసం ప్రార్థనలు చేయాలి..**
**రెవరెండ్ కె.సతానియేల్,రాజేం ద్రనగర్ నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్యక్షులు**

దేశం కోసం,అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం ప్రతి క్రైస్తవుడు ప్రార్థించాలి.అనేక సమస్యలు ఇబ్బందుల నడుమ దేశం ఉందని,ఆ సమస్యలన్నింటి నుంచి దేవుడు ప్రజలందరిని కాపాడాలని ప్రార్థనలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రైస్తవులకు, క్రైస్తవ సంఘాలకు చేస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాలు బాగున్నాయి.

# వెంకట్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన ఆకారపు అరుణ్ పటేల్




**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీ ప్రజల ఆహ్వానం మేరకు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ బుధవారం సత్యానగర్,రవీందర్ రెడ్డినగర్, లక్ష్మీశ్రీకాంత్ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. బస్తీ బాట కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది.కాలనీ ప్రజలు,పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి,తమ కష్టసుఖాలను, సమస్యల ను పంచుకున్నారు. ప్రజలు చూపిస్తున్న ఈ నమ్మకమే మమ్మల్ని మరింత ఉత్సాహంగా పని చేసేలా ప్రేరేపిస్తోందని అరుణ్ పటేల్ పేర్కొన్నారు.ప్రజలు బస్సు స్టాప్ ఏర్పాటు ప్రయాణికుల సౌకర్యార్థం సదుపాయాల తో కూడిన బస్సు స్టాప్, కూర్చోవడానికి కుర్చీలు మరియు బస్సు వేళల బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. చీకటి పడితే కాలనీల్లో తిరగడానికి ఇబ్బందిగా ఉందని,వెంటనే వీధి దీపాలు సరిచేయాలని విన్నవించారు.డ్రైనేజీ,రోడ్లు వేయాలని ప్రజలు కోరారు.దోమల వల్ల వ్యాధులు ప్రబలకుండా రోజు దోమల నివారణ స్ప్రే చేయించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల అసోసియేషన్ల ప్రతి నిధులు,కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## "సూర్యరేఖ" దినపత్రిక కథనానికి స్పందన..



**నిజాంపేట,డిసెంబర్24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని చిరుగా వాగు వద్ద ప్రమాదకరంగా మూలమలుపు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పలుమార్లు"సూర్య రేఖ"దినపత్రికలో ప్రచురితం కాగా 765 డీజి ఆర్అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా మూలమలుపు వద్ద రీలింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.దీంతో ప్రమాదాలు జరగకుండా రీలింగ్ ఉపయోగపడుతుందని రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులను పలువురు అభినందించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బస్తీల అభివృద్ధికి పెద్దపీట..

నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ లోని పఠాన్ బస్తీలో బీరప్పగడ్డ నుండి ఓల్డ్ మల్లాపూర్ వరకు డ్రైనేజీ పనులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.22 లక్షల నిధులు మంజూరు చేసినందుకు క ృతజ్ఞతగా ఓల్డ్ మల్లాపూర్ బీరప్పగడ్డ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిమ్మల్ని అనిల్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బస్తీల అభివ ృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్,బీరప్పగడ్డ ప్రాంత బస్తీ వాసులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ.సుదర్శన్,మక్తాల బాలరాజ్ గౌడ్,కె.సాయికిరణ్ గౌడ్,టీ.శ్రీకాంత్ రెడ్డి,కోయగూర బాల్ రాజ్ గౌడ్,కె. రాజేష్,ఎస్ వి. కిట్టు,వి.శ్రీనివాస్ ఫసియుద్దీన్,పర్వతాలు,జానీ భాయ్ కె.సురేష్ గౌడ్,ఎం.జయంత్ గౌడ్,గడ్డం వినీష్ యాదవ్ శివ, ఫిరోజ్, రవి,నర్సింహాగౌడ్,ఆనంద్,అజీమ్,సాయి,వెంకట్,పాషా మహిళా నాయకు రాళ్లు జమీలా బేగం,శైలజ గౌడ్,సోనీ గౌడ్,ఇష్రాత్ బాను, పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో ప్రశాంతంగా సురక్షితంగా జీవించేలా అవసరమైన నిరయాలు తీసుకున్న అసోసియేషన్ ప్రతినిధులు

అసోసియేషన్ తీసుకున్న నిరయాలకు కట్టుబడి యజమానులు ఉండాలి..



**ఉప్పల్,డిసెంబర్24 (సూర్యరేఖ)** ఉప్పల్ బగాయత్ రెసిడెన్షియల్ కాలనీలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఫర్నిచర్ షాప్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం చుట్టుపక్కల నివాసితులందరిని తీవ్ర భయభ్రాంతులకు గురిచేసింది.ఈ ఘటన కారణంగా వాయు కాలుష్యం, భద్రతా లోపాలు వంటి అనేక సమస్యలు స్థానికుల నిత్యజీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.వారందరూ అసోసియేషన్‌ను సంప్రదించి తమ బాధను వ్యక్తపరిచారు.ఎన్నెన్నో ఆశలతో మాడ్రన్ రెసిడెన్షియల్ లేఅవుట్ అని ఇళ్ళు కొనుక్కున్నాము,కాని ఇలాంటి సంఘటనలు తీవ్ర భయభ్రాంతులను కలిగిస్తాయి.అసోసియేషన్ వెంటనే సహాయం అందించాలని కాలనీ ప్రజలు కోరారు.అసోసియేషన్ వెంటనే స్పందించి బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఉప్పల్ బగాయత్ ప్లాట్ యజ మానులందరికీ,అసోషియెషన్ తరపున సమావేశంలో కీలక నిరయాలు తీసుకున్నారు.ఇకపై ప్లాట్‌లను లీజ్‌కు ఇవ్వేటప్పుడు,స్థానిక నివాసుల ఆరోగ్యం,భద్రత,జీవనశైలిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం కలగకుండా చూసే విధంగా మాత్రమే వ్యాపారాలు,కార్యకలాపాలు అనుమతించాలని కాలుష్యం,అగ్ని ప్రమాదం లేదా ఇతర భద్రతా ప్రమాదాలు కలిగించే యూనిట్లు,కార్ వర్క్‌షాప్‌లు అమెజాన్ లాంటి గోదాంలకు ప్లాట్‌లను లీజ్‌పై ఇవ్వకుండా బాధ్యతాయుత నిరయాలు తీసుకోవాలని సూచించారు.నివాస ప్రాంత స్వభావాన్ని కాపాడుతూ మహిళలు,పిల్లలు, వృద్ధులు సహాప్రతి నివాసి ప్రశాంతంగా,సురక్షితంగా జీవించగల వాతావరణం ఉండేలా ప్లాట్ వినియోగంపై నిరయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్ సమావేశం తీర్మానించిన అంశాలను గౌరవించి,భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు,ఇబ్బందులు మళ్లీ రాకుం డా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఏఎస్ రావునగర్ డివిజన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ప్రసంగిసస్తూ...ఎఎస్ రావునగర్ లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కాశీటిప్రసాద్ ఆధ్వర్యంలో జమ్మిగడ ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలో సభకు అతిథిగా హాజరైనందుకు సంతోషంగా ఉందన్నారు. యువత కుల-మతాలకతీతంగా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. మన భారత దేశంలో హిందూ-ముస్లిమ్-సిక్-ఇసాయి ఇలా అన్నిమతాల ప్రజలకు సమాన పౌరసత్వాన్ని,హక్కులను భారత రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు.అన్ని మతాల సారం ఒక్కటేనని,దేవుడొక్కడే అని,మనిషి ప్రేమ ఆప్యాయతలతో మెలగాలన్నారు.ప్రస్తుతం కొన్ని రాజకీయ,మత,ప్రాంతీయ పర రాజకీయాలతో దేశ ఐక్యతలో విభిన్న మార్పులు సంభవించడతో భావి ప్రధాని,జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి దేశంలో నెలకొన్న అశాంతిని తొలగించి దేశాప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించార ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్ ,దేవదాస్ ,ఎ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాశీటిప్రసాద్ మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోత అంజి రెడ్డి,ఆలూరయ్య,పాకాల రాజు,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,అజీజ్,శ్రీకాంత్ రెడ్డి,పెద్ది నాగరాజు, పెద్ది శ్రీను,త్రినాధ్,ఉపేందర్ రెడ్డి అల్లం రాకేష్ యాదవ్,తీనూరి శ్రీహరి బల్నర్శింహ విల్సన్, రామలింగం సందీప్ కిరణ్ విజయేందర్ పటేల్,రావు,సయ్యద్ రహ్మద్దుల లింగం నర్శింహ రాధాకృష్ణ మేఘరాజు మోహన్ మల్లారెడ్డి, ఆదినారాయణ్ వాటర్‌ఫుట్ శ్రీను శివ సంజీవ్ రెడ్డి, ప్రభాకర్,ఎస్.కె.వల్లి సత్యనారాయణ ముత్తు, భవాని సునీత సంధ్యరాణి రాధా,విజయలక్ష్మి నిర్మల కే.లక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో నాకాబంది.. పత్రాలు లేని వాహనాల స్వాధీనం





**బెల్లంపల్లి,డిసెంబర్24(సూర్యరేఖ)** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ పరిధిలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు.డిసెంబర్ 23న సరైన పత్రాలు లేని 7 టూ వీలర్లను పోలీసు తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్నారు.డిసెంబర్ 24న సరైన పత్రాలు,నెంబర్ ప్లేట్లు లేని తొమ్మిది టూ వీలర్లు,ఒక ఆటోను స్వాధీనపరచుకున్నారు.అధికారుల సూచనల మేరకు ఈ నెల31వ తేదీ వరకు ప్రతిరోజూ బెల్లంపల్లి పట్టణంలో నాకాబంది కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలతో ప్రయాణించాలని సూచించారు.సరైన నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో రోడ్లపై తిరగవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడిపితే గరిష'ంగా రూ.10,000 వరకు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కే.శ్రీనివాసరావు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# రాష్ట్రానికే మోడల్ గా పేట వ్యవసాయ మార్కెట్

**ఏఎంసి ఛైర్మన్ రాంపురం శివారెడ్డి.**
**రూ.2.44 కోట్లతో కవర్ షెడ్ నిర్మాణం.**
**రూ.96 లక్షలతో 47దుకాణాల మరమ్మతులు..**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్24 (సూర్యరేఖ)** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి ఆశీస్సులతో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ లో అభివృద్ధి పనులకు ఏఎంసి ఛైర్మన్ రాంపురం శివారెడ్డి శ్రీకారం చుట్టారు.రైతులు పంటలను నిల్వ చేసుకోవడాని కి వీలుగా రూ.2.44 కోట్లతో కవర్ షెడ్ నిర్మా ణం,రూ 96 లక్షలతో 47 దుకాణాల మరమ్మతు లకు బుధవారం శంకుస్థాపన చేశారు.రబీ సీజన్ పంటలు మార్కెట్ కు చేరేవరకు శరవేగంగా ఈపనులను పూర్తి చెయ్యాలని,రైతులకు ఎలాంటి అసౌకర్యాన్ని కలిగించకూడదని కోరారు.త్వరలో నే మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి,వైస్ చైర్మన్ కోనంగెరి హన్మంతు మాజీ చైర్మన్లు సుధాకర్, నాగరాజు,ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్,మాజీ కౌన్సిలర్లు రమేష్,వినోద్,మారుతి భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షుడు వెంకోబా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధుసూదన్ రెడ్డి,నారాయణపేట మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కార్తీక్ రెడ్డి, అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి,భైరం కొండ సర్పంచ్ సిద్ధి రాంరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లుశరణప్ప, వెంకటప్ప రాగ్యనాయక్,లక్ష్మయ్యగౌడ్, చిన్ననర్స ప్ప వినితమ్మ,వెంకటయ్య తాహిర్ హుస్సేన్ రాజారెడ్డి శివకుమార్ బాలరాజు మార్కెట్ సెక్రటరీ భారతీ సూపర్వైజర్ లక్ష్మణ్ గొల్ల రవి, పళ్ళ అనిల్, వెంకటప్ప,పల్లి రవి,భైరం కొండ సాయి,ట్రేడర్ల సంఘం అధ్యక్షుడు సంగు కార్య దర్శి రాఘవరెడ్డి, షాపు యజమానులు కన్నాజగ దీష్,ఆనంద్ లాహూటి,వేణు,రఘు ఇతరవర్తకు లు,ఉట్కూర్ సూర్యకాంత్ మాజీ కౌన్సిలర్ హమాలీలు,దడ వాయిలు,రైతులు పాల్గొన్నారు.

## నూతన సీఐ ముత్తుయాదవ్,ఎస్సై ప్రశాంత్ రెడ్డిలను సన్మానించిన జై భీమ్ జై రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం



**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ కు నూతనంగా సీఐగా బాధ్యతలు తీసుకున్న ముత్తు యాదవ్ ను అలాగే ఎస్సై ప్రశాంత్ రెడ్డిని జై భీమ్ జై రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రేమావతి పేట్ గ్రామంలో గల బేతేస్తా ప్రార్ధన మందిరంకు రేపు క్రిస్మస్ సందర్భంగా ఆహ్వానించిన చర్చీ పెద్దలు గోల్కొండ శంకరయ్య,తంగడిపల్లి భాస్కర్ సునిగంటి యాదయ్య,కవ్వగూడెం హరినాథ్,గోల్కొండ లేవిరాజ్,గోల్కొండ ఉపేందర్,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్,ఎడ్లకాడి అనిల్ కుమార్,రాకేష్,ఎరుకలి పవన్ తదితరులు ఆహ్వానం పలికిన వారిలో ఉన్నారు.

# మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లో రూ.1.70, లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**





**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)**మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో రూ.17లక్షల అంచనా వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండా రపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ,ఉప్పల్ నియోజకవర్గం అభివ ృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా క ృషి చేస్తామని డివిజన్ అభివ ృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.రూప,ఏ.ఈ స్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,శ్రీనివాస్,నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే,ఉల్లెం బాలరాజు,మోర మల్లారెడ్డి,దేవిరాజ్, అంజయ్యగౌడ్,శివరాంప్రసాద్,పంగ యాకుబ్, బాలనరసింహ,యాదగిరి,ఎల్లయ్య,వేణుగౌడ్, శ్రీనివాస్ యాదవ్,భానురి రాకేష్,ఐలవేణి రాజు, శ్యామ్ పాత్రో,సాయి,నిఖిల్,చారి,బాలయ్యగౌడ్, నరహరి,కుమార్,ప్రసాద్,సాయి కుమార్,నవీన్ గౌడ్, పూస రమేష్,కుమార్,హరినాథ్ రెడ్డి,భూపాల్ గౌడ్, లింగం,జైపాల్,సామ్ సన్,అజయ్,కిరణ్,భాగ్యమ్మ, జ్యోతి,శేఖర్ గౌడ్,దండెం నరేందర్,నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాజేందర్ డేగాన్ బీజేపీ పార్టీకి చేసిన సేవలు వేల కట్టలేనివి..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)** జియాగూడ డబుల్ బెడ్ రూం కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో వాజపేయి 101వ జన్మదినం,స్వర్గీయ రాజేందర్ డేగాన్ మెమోరియల్ క్రికెట్ టొర్నమెంట్ జీయగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ పర్యవేక్షణలో నిరహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ వాజేపాయి,స్వర్గీయ రాజేందర్ డిగన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్పొరేటర్ బోహిని దర్శన్ నివాళలు అర్పించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తము 26 టీమలు పాల్గొన్నాయి.ఈ సందర్బంగా జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ మాట్లాడుతూ...స్వర్గీయ రాజేందర్ డేగాన్ బిజెవైఎం గోల్కొండ జిల్ల అధ్యక్షులుగా బీజేపీపార్టీకి ఎంతో సేవ చేసాడని,స్పోర్ట్ కు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవాడని గుర్తు చేసుకొన్నారు.అందుకోసమే అయన పేరుపై మెమోరియల్ క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.25న వాజపేయి జేయంతి పురస్కరించుకొని గెలిచిన వారికీ ట్రోపీతో పాటు నగదు బహుమతిని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,డబల్ బెడఉరూమ్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ రావు,భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ,బీజేపీ నాయకులు అన్ను యాదవ్,మురళి,టిల్లు,జి.మహేందర్,ఎన్.జగదీష్ తదితర నాయకులు క్రికెట్ జట్ల సభ్యులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో మన స్వఛతే మన బాధ్యత కార్యక్రమం..

**పాల్గొన్న కాసర్ల స్వామిగోదావరి**

**కామారెడ్డి,డిసెంబర్24(సూర్యరేఖ)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని12వ వార్డులో బుధవారం మాజీ కౌన్సిలర్ కాసర్ల స్వామిగోదావరి తన సొంత డబ్బులతో మురికి కాలువలు పిచ్చి మొక్కలు తొలగించారు.20 మంది లేబర్ తో 12వ వార్డు మొత్తం తిరుగుతూ ఎక్కడెక్కడ డ్రైనేజీ నీరు నిలిచిందో చూసి వెంటనే నీరు నిలవకుండా క్లీన్ చేస్తున్నారు.20 రోజులపాటు 12వ వార్డు మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ చేస్తామని తెలిపారు.12వ వార్డులో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నామని తెలిపారు.వార్డు ప్రజలు కూడా సహకరించాలని స్వామి కోరారు.స్వామి చేస్తున్న పనికి 12వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# జీవో 252 సవరణకు పట్టుపడుతున్న జర్నలిస్టు సంఘాలు

ఐక్య కార్యాచరణకు రంగం సిద్ధం..
ఈనెల 27న రౌండ్ టేబుల్ సమావేశం..
జర్నలిస్టు సంఘాల అత్యవసర భేటీలో కీలక నిర?యాలు..



**హైదరాబాద్,డిసెంబర్24(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ రూల్స్ ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252పై పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం హైదరాబాద్ లో అత్యవసర సమావేశమయ్యాయి.అటు జర్నలిస్టులకు,ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి,తప్పుల తడకగా ఉన్న252 జీవో సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆ సంఘాలు నిర?యించాయి.ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏడబ్ల్యూజేఏ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్)ప్రతినిధులు మామిడి సోమయ్య, కే.కోటేశ్వర రావు,పులిపలుపుల ఆనందం, అనంచిన్ని వెంకటేశ్వరరావు,సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిరయాలను వారు మీడియాకు వెల్లడించారు.ఈ నెల 27న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను కలుపుకొని ముందుకు సాగాలని నిర?యించినట్లు తెలిపారు.ప్రభుత్వం ఇక నుంచి రెండు రకాలైన కార్డులిస్తామని నిరయం తీసుకోని జర్నలిస్టులను అయోమయా నికి గురిచేస్తోందని,ఈ అక్రెడిటేషన్ కార్డు,మీడి యా కార్డుల వల్ల వనగూరే ప్రయోజనాలను స్పష్టంగా పేర్కొనలేదని వారు తెలిపారు. అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా మాత్రమే ఉపయోగపడుతుందని అయితే డెస్క్ జర్నలిస్టులు మీడియా కార్డును కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వాడుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొనటం ఏమిటని ఈ నిబంధన సరికాదని అన్నారు. తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డులివ్వనున్నారు.అది కూడా వెబ్సైట్లకు మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డులకు భారీగా కోతపడుతుందని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా,కొత్త జీవోతో అవి 10వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కార్డు పోతే డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి రూ.250 ఫీజు విధించారు. పైగా కార్డు కోల్పోతే పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేయటం కూడా సరికాదని వారు పేర్కొన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేది.ఇప్పుడు అది రద్దు చేశారని స్టేట్ జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులిస్తారని దీనిపై ప్రభుత్వంతో చర్చించాలని వారు తెలిపారు. గతంలో జనరల్,స్పోర్ట్స్ కల్చరల్ ఫిల్మ్ కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో. అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని,దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని,జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని,కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు,సర్పంచ్ లకు,పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని వారు కోరారు.ఇది వరకు పట్టణ ప్రాంతాలు,మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు.కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని,ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు,లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టుది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని,ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు.ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని,మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈజీవోను సవరిచాంచాలని వారు కోరారు. ఈ నెల 27తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాలు పాల్గొంటాయని ఇందులో జీవో 252పై చర్చించి కార్యాచరణను రూపొందిస్తామని, అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# 65 చర్చిల మరమ్మతుకు రూ.19.5 లక్షల నిధులు

చెక్కును అందజేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి






**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని 65 చర్చిల ముసాబు కోసం ప్రభుత్వపరంగా రూ.19.5 లక్షలను మంజూరు చేసిందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి,డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతీ,లు తెలిపారు.అందుకు సంబంధించిన చెక్కును బుధవారం క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ద్వారా రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయానికి అందజేశారు.ఈ సందరరేగా ఆర్ శ్రావణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం క్రిస్మస్ పర్వదినం సందరరేగా చర్చీల ముస్తాబు కోసం దరఖాస్తు చేసుకున్న ఒక్కోక్క చర్చికి రూ.30వేల చొప్పున అందజేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్,క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,లు ప్రత్యేక చొరవ తీసుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న 65 చర్చీలకు రూ.19.5 లక్షలను మంజూరు చేయించారన్నారు.ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోలేని వారు డిసెంబరు 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం..కొమురయ్య, క్రైస్తవ సంఘాల ప్రతినిధి మలాకీ రత్నం,శ్రీనివాస సేవా సమితి అధ్యక్షులు పెండ్యాల సాయిమల్లిక్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం







రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**సంగారెడ్డి,డిసెంబర్24(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ద ృష్టి సారించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి గ్రామంలో భూగర డ్రైనేజ్ స్టార్మ్ వాటర్ నీరు బ ృందావన్ కాలనీ టాటానగర్,ప్రగతి కాలనీ నుంచి వచ్చే డ్రైనేజ్ నీటి సమస్య వల్ల చాలా రోజుల నుంచి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు విజ్ఞప్తి చేయడంతో సీవరేజ్ పైప్ లైన్ వ్యవస్థ,స్టార్మ్ వాటర్ నుంచి వచ్చే వాటర్ పైప్లైన్ వ్యవస్థ సరిపడా లేనందువల్ల డౌన్ ప్రాంతంలో ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నా మని తెలియజేయడంతో జలమండలి మున్సిపల్ అధికారులు,పార్టీ నాయకులు బస్తీవాసులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...సివరేజ్ పైప్ లైన్,జలమండలి సరిపడి మూల్యంతో నూతన పైప్లైన్ కోసం ప్రణాళికలు ప్రాతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా పైప్ లైన్ వెళ్ళే దారిలో సంబంధిత బస్తీవాసులతో చర్చించి నూతన పైప్ లైన్ పనులు ప్రారంభం అవుతాయని,పనుల ప్రణాళికపై బస్తీవాసులతో చర్చించారు.అదే విధంగా ప్రజల ఇబ్బందుకు గమనించి పైప్ లైన్ వేసే దారిలో ప్రైవేట్ ల్యాండ్ వారితో చర్చించి సమస్య పై పూర్తి అవగాహన కల్పిస్తూ వారితో చర్చలు జరిపారు.సానుకూలంగా స్పందిస్తూ ప్రజల కొరకు బస్తీ అభివ ృద్ధిలో భాగం పంచుకోవాలని తెలియజేశారు.అనంతరం వీలు అయినంత త్వరగా పనులను ప్రారంభమయ్యే విధంగా చూస్తానని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,రావుల భాస్కర్,మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,కొవ్వాకుల బాబు,రాము యాదవ్,పుండర్ యాదవ్ యాదవ్,జై రామ్, సీహెచ్ దాస్,బిక్షపతి ఎన్ను శంకర్ రెడ్డి,నరసింహ మొగులయ్య జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ నర్సింహ మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,జల మండలి సూపర్ వైజర్ లోక్ నాథ్,రఘు నాయక్,బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవ వేడుకలు..

ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లింగరాజు



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** రామంతపూర్ జెఎస్పీఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో ఈనెల 30వ తేదీన నిర్వహించే 58వ వార్షికోత్సవ వేడుకల సందరరేగా బుధవారం ఉత్కృష్ట25 కార్యక్రమంలో భాగంగా సాంప్రదాయ దినోత్సవ వేడుకలు ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్, ఆయుష్ అదనపు డైరెక్టర్ డాక్టర్ ఎన్.లింగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి సిబ్బంది ప్రొఫెసర్లు,కళాశాల విద్యార్థిని విద్యార్థులు నిండు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు.విద్యార్థుల నృత్య పోటీలు,పాటల పోటీలు భరతనాట్యం ఎంతగానో అలరించాయి. పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సంపాదించిన విద్యార్థులకు,ఇటీవల నిర్వహించిన కల్చర్ ప్రోగ్రాంలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.లింగరాజు,వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,కృష మూర్తి,కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ సత్యవేణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి పార్థసారథి,లతోపాటు పీ.జీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభినందన సభలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన టి.హనుమంత్ రెడ్డిని సన్మానించిన మంత్రి

అంబేద్కర్,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్24 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,నర్వమండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరి ఆధ్వర్యంలో అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా స్థానిక ఎన్ని కలో నూతనంగా గెలు పొందిన సర్పంచ్ టి.హన్మంత్ రెడ్డిని,ఉపసర్పంచ్ అజయ్,వార్డ్ మెంబెర్లను రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి సన్మానించారు.నర్వలో జరిగిన ఈ అభినందన సభలో మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ. అభివ ృద్ధిలో భాగంగా2026 సంవత్సరంలో పెద్ద గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు,చిన్న గ్రామపంచాయతీలకు రూ.5 లక్షల ప్రకారం డెవలప్ మెంట్ కోసం స్పెషల్ గిఫ్ట్గా నిధులు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారని,అభినందన సభలో మంత్రి పేర్కొన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయం..

ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్24(సూర్యరేఖ)** క్రిస్మస్ పండుగ సందర్భంగా ఉప్పల్ డివిజన్ చర్చికాలనీలోని లుర్దు మాత చర్చిలో మున్సిపల్ కార్మికులకు గిఫ్ట్పరమేశ్వర్ రెడ్డి గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నరాని కాంగ్రెస్ సర్కార్ సర్వమతాలను గౌరవిస్తూ వాటికి సముచిత స్థానం కల్పిస్తున్నదని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.క్రిస్మస్ వేడుకలను పేదలు ఘనంగా జరుపుకునేలా చర్చికాలనీ అధ్యక్షులు జాన్ విల్సన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి సమన్యాయం చేస్తున్నారని ప్రతి ఒక్క మతాన్ని గౌరవిస్తూన్నారని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమలో ప్రవీణ్ కుమార్,సతీష్ కుమార్,సుధాకర్,లుధు రెడ్డి,ఆరోగ్య మేరీగారు,భాస్కర్ మరేనెని,వినయ్ మక్కెన,కిరణ్ కుమార్, బాల తదితరులు కార్తీక్,రాము పాల్గొన్నారు.

# అపూర్వమైనది పూర్వ విద్యార్థుల సమ్మేళనం







**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)** స్నేహం ఎన్నటికీ వాడిపోని జ్ఞాపకమని..కాలం గడిచినా మరింత బలపడే బంధమని శివరాంపల్లి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల1996-97బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిరూపించారు.రంగారెడ్డి జిల్లా శాతంరాయ్ సమీపంలోని ఎల్.వీ.ఎన్ గ్రీన్ అక్రెస్ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన వారి ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా,ఆహ్లాదకరంగా సాగింది.దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆటపాటలతో సందడి చేస్తూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందరరేగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో పొందిన క్రమశిక్షణ విలువలు,గురువుల శిక్షణే తమ జీవితాలకు బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు.అదే తమను నేడు సమాజంలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా చేసిందని పేర్కొంటూ తమను తీర్చిదిద్దిన గురువుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.అలాగే,స్నేహం అనేది అవసరాల కోసం పుట్టేది కాదని,అది మనసులను కలిపే పవిత్రమైన బంధమని అభిప్రాయపడ్డారు.ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య ఆత్మీయత ఏ మాత్రం తగ్గలేదని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సమ్మేళనం కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా,తమ పాఠశాల అభివృద్ధి,పేద విద్యార్థుల చదువులకు సహాయం అందించాలనే సామాజిక బాధ్యతను స్వీకరించాలని ఏకగ్రీవంగా నిరయించారు. చివరగా ఈ కార్యక్రమం స్నేహానికి,గురు భక్తికి ప్రతీకగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో 1996-97 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# బంగ్లాదేశ్ హిందువులకు అండగా నిలవాలి





**బంగ్లాదేశ్ లో హిందూవులపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించిన చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)** బంగ్లాదేశ్ లో హిందూవులపై జరుగుతున్న అఘాయిత్యాలు పెచ్చుమీరుతున్నాయని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ చౌరస్తాలో బాంగ్లాదేశ్ పీఎం మొహమ్మద్ హుస్సేన్ దిష్టిబొమ్మను కార్యక్రమం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అక్కడి అరాచక శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందరరేగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ..బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని,వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. పొరుగు దేశంలో శాంతియుతంగా జీవిస్తున్న హిందువులపై పథకం ప్రకారం దాడులు జరగడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం దాడులు మాత్రమే కాదని,ఒక వర్గాన్ని నిర్మూలించే ప్రయత్నమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బంగ్లాదేశ్‌లో హిందువుల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని,వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ జరుగుతున్న అల్లర్లు,దోపిడీలు,హత్యలు తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని,ప్రపంచ దేశాలు దీనిని గమనించాలని కోరారు.కేవలం మతపరమైన విద్వేషంతో అమాయకులపై, మహిళలపై దాడులు చేయడం హేయమైన చర్య అని వారు మండిపడ్డారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేస్తున్నారని, అక్కడ మైనారిటీలుగా ఉన్న హిందువులకు తక్షణమే రక్షణ కల్పించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడం సుధాకర్,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ సత్యనారాయణ ముదిరాజ్,కిరణ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్,వెంకట్ రెడ్డి,రాజు పైల్వాన్ శశికాంత్ శర్మ,ఎస్బీ హరినాథ్ ముకేష్ జయనంద్ రెడ్డి,సిద్దేశ్వర్,అనురాధ,ఉమ సరిత విజయ రెడ్డి,గాయత్రి,క ృష?వేణి,శేఖర్ శెట్టి బాలకృష్ణసతీష్,లకన్,శివ రాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు

**మందమర్రి పట్టణంలో పోలీసుల నాక బంధి.. సరైన వాహన ధ్రువపత్రాలు లేకుంటే చర్యలు.. సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి**



**మందమరి,డిసెంబర్24 (సూర్యరేఖ)** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్ సమీపంలోని టోల్ గేట్ వద్ద బుధవారం సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు నాక బంది నిర్వహించారు.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ సారధ్యంలో మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ఒకేసారి నిర్వహించిన నాకాబందిలో బాగంగా మందమర్రి పట్టణంలో చేపట్టిన నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ కే. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా అనుమానిత వ్యక్తుల కట్టడి,నేరాల నియంత్రణ అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడం గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు,దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించి,వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, ఫిట్నెస్,పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు,వాహన ధ్రువపత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించామని తెలిపారు.రానున్న రోజుల్లో తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని,వాహనాల యజమానులు ప్రయాణ సమయంలో తమ వెంట తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైశివనీతి రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దామరగిద్దలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**దామరగిద్ద,డిసెంబర్24(సూర్య రేఖ):** దామరగిద్ద మండల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయి లక్ష్మి మాట్లాడుతూ..అందరు వికలాంగులు మనోధైరంతో ఉండాలన్నారు.ప్రభుత్వ పతకాలను ఉపయోగించుకోవాలని దైర్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్ సత్యనారాయణ,డీసీఎం ఆంజనేయులు,మండల వికలాంగుల అధ్యక్షులు గజలప్ప,సీసీలు,వికలాంగుల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎల్పీజీ గ్యాస్ డెలివరీ బాయ్స్ అండ్ స్టాఫ్



**బెల్లంపల్లి,డిసెంబర్24(సూర్యరేఖ)** ఆల్ ఎల్పీజీ గ్యాస్ డెలివరీ బాయ్స్ అండ్ స్టాఫ్ అసోసియేషన్ మంచిర్యాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్‌ను సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అసోసియేషన్ న్యాయ సలహాదారుడు మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ... జిల్లాలో పనిచేస్తున్న ఆల్ ఎల్పీజీ గ్యాస్ డోర్ డెలివరీ బాయ్స్ అండ్ స్టాఫ్ అసోసియేషన్‌ను ఈ నెల10న అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.అసోసియేషన్ లక్ష్యాలు,సభ్యుల సంక్షేమం,భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కుదురుపాక పోషం, వర్కింగ్ ప్రెసిడెంట్ అకూదారి మల్లేష్,వైస్ ప్రెసిడెంట్లు బత్తుల నరేష్,ఉప్పు చిన్నయ్య,రౌతు మల్లేష్,ప్రధాన కార్యదర్శులు అనుముల మహేష్,షేక్ పెరగని శ్రీనివాస్,బెల్లంపల్లికి చెందిన లీగల్ అడ్వైజర్ మొహమ్మద్ ఇమ్రాన్,కార్యవర్గ సభ్యులు కృపానందం,రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం,డిసెంబర్24(సూర్య రేఖ) :** విద్య,వైద్యం సంక్షేమ రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు,భోజన నాణ్యత,బోధన ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం ఆకస్మికంగా గురుకులాన్ని సందర్శించారు.గురుకుల వసతి గృహ భవనాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులు,ప్రిన్సిపల్‌తో మాట్లాడి విద్యార్థుల సంఖ్య,మెనూ అమలు,భోజన సమయాలు,గత విద్యార్థుల ప్రగతి వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్‌లో వంట పాత్రలను తనిఖీ చేసి,విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు.భోజనం సందర్భంగా వారు వచ్చిన ప్రాంతాలు,స్థానిక బోధన నాణ్యత,మెనూ అమలు వంటి అంశాలపై విద్యార్థినీలతో నేరుగా సంభాషించారు.తదుపరి లైబ్రరీని సందర్శించి గ్రూప్ గ్రూప్ వంటి పోటీ పరీక్షలకు అవసరమైన అవగాహన,పుస్తకాలు,మెటీరియల్ అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.దోమల నివారణ కోసం విద్యార్థినీలు తయారు చేస్తున్న అగరవత్తుల తయారీ విధానాన్ని చూసి,వాటిని బ్రాండింగ్ చేసి మార్కెట్‌లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచనలు ఇచ్చారు.విద్యార్థుల హెల్త్ యాప్, ఆరోగ్య కార్డుల వివరాలను తెలుసుకున్న డిప్యూటీ సీఎం విద్యార్థినీలు స్వయంగా వేసిన చిత్రాలను బహుమతిగా స్వీకరించి,గురుకుల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా జరిగిన ఈ ఆకస్మిక పర్యటన గురుకులంలోనే కాకుండా సర్వత్రా విశేష ఆసక్తిని కలిగించింది.

# శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ నాకాబంది





**మద్యం సేవించి డ్రైవింగ్‌కు చెక్**

**రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు**

**మంచిర్యాల,డిసెంబర్24(సూర్యరేఖ)** మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పోలీసులు ఒకేసారి నాకాబంది నిర్వహించారు.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బుధవారం పోలీస్ అధికారులు ఒకేసారి నాకాబందిలో భాగంగా వాహనాలను తనిఖీలు నిర్వహించారు.జిల్లాలో అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా,అనుమానిత వ్యక్తుల కట్టడి,నేరాల నియంత్రణ,అవాంఛనీయ సంఘట నలను అరికట్టడానికి,అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు,సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది.నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు,అనుమానాస్పద వాహనాల ను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఫిట్నెస్,పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,హెల్మెట్ లేని వారు,వాహన ధ్రువపత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి,జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ,ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు,వారు వెళ్లే ప్రదేశం వివరాలు,వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది.రామగుండం కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో శాంతి భద్రతల పరిరక్షణ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని,ప్రజలు పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గోనె సోలోమోన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన**

**ప్రొటెస్టంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం**



**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ప్రొటెస్టెంట్ చర్చిల సీనియర్ పాస్టర్ల ప్రతినిధి బృందం బుధవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము కష్టపడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశామని తెలిపారు.అయితే నేటి వరకు తమకు గుర్తింపు రాలేదని ప్రతినిధి బృందం తెలిపింది.తమ బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్‌కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు. అలాగే తమ బృందంలో ఉన్న వారికి వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర పదవులు ఇవ్వాలని కోరారు.గోనె సోలోమోన్ రాజు క్యారియర్ 1983లో ఎన్ఎస్ యూ ఐ నగర ప్రధాన కార్యదర్శిగా ప్రారంభమై,ఆపై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర119 నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్‌లు,క్రైస్తవ సంస్థలు,వ్యక్తులు గోనె సోలమన్ రాజ్ పదవి కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశారని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టంట్ క్రైస్తవ నాయకత్వానికి సహకారం అందచేస్తానన్నారు. వచ్చే ఏడాది హైదరాబాద్‌లో ఒక లక్ష మందితో క్రైస్తవులతో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలియచేశారు.వేం నరేందర్ రెడ్డిని కలసిన వారిలో రెవరెండ్ డాక్టర్ ఎం.పురుషోత్తం రెవరెండ్ బి. విన్సెంట్,రెవరెండ్ కె.డేనియల్ రెవరెండ్ పి. జయప్రకాష్,బ్రదర్ బెనోని రిచర్డ్,బ్రదర్ బి. ప్రేమ్‌సాగర్,తదితరులు ఉన్నారు.

# యువత క్రీడలవైపు దృష్టి సారించాలి






**దర్గా ప్రీమియర్ లీగ్-2025లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాస్ గౌడ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)**క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం పెంపొందించుకునేందుకు ఎంతగానో దోహదం చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన లీగ్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పోటీలో గెలుపొందిన విజేతలు,రన్నరప్‌లకు ఆయన బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువత క్రీడలపై దృష్టి పెట్టాలని,అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అవకాశం దక్కుతుందని అన్నారు. మానవ జీవితంలో క్రీడలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని చెప్పారు.విద్యా, ఉద్యోగ అవకాశాలు సాధించడంలో ఎంతో దోహద పడుతాయని అన్నారు.క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ,క్రీడల పట్ల వారికి ఉన్న ఆసక్తిని ఆయన అభినందించారు.క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైనా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు.క్రీడల్లో పాల్గొనడానికి క్రీడాకారులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని,రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని వివరించారు.

## సైబర్ నేరస్తుడు అరెస్టు



**ఖమ్మం,డిసెంబర్24(సూర్య రేఖ) :** ఆన్లైన్ లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి,సుమారు రూ.8,38,114.16 మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం రూరల్ మండల ఏరియాలో అరెస్టు చేసినట్లు ఖమ్మం కమిషనర్ సునిల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలానికి చెందిన జర్పుల విజేందర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్,ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు రూ.9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను రూ.12,604 అకౌంట్ లోకి వెళ్ళిన అకౌంట్ హోల్డర్ అయిన ఖమ్మం రూరల్ మండలంకు చెందిన హుస్సేన్ ను అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డీఎస్పీ,సీహెచ్ ఆర్వీ ఫణిందర్ ను ఆ టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేశ్,ఎస్సైలు జి.రంజిత్ కుమార్,ఎం.విజయకుమార్,హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాస రావు, కానిస్టేబుల్స్ భాను మూర్తి,కిషన్ రావు,పగడాల శ్రీనివాస రావు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి సునీల్ దత్ అభినందించారు.

## క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి..

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్?**



**కొల్చారం,డిసెంబర్24(సూర్యరేఖ)** యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం క్రిస్మస్? పండగను పురస్కరించుకొని కలెక్టర్ రాహుల్ రాజ్ క్రిస్టియన్? సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకొనే పండగ క్రిస్మస్?ను ఎంతో పవిత్రంగా భావిస్తారని..క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన అందరి ఆరాధనలు అందుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు.క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రాహుల్ రాజ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ హక్కుల సాధనకు ఐక్య కార్యాచరణ..

**రామాయంపేటలో బీసీ సంక్షేమ సంఘం నేతల విస్తృత సమావేశం..**



**రామాయంపేట, డిసెంబర్24 (సూర్యరేఖ)** బీసీ వర్గాల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై పోరాటం మరింత ఉధృతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. రామాయంపేటలో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ వర్గాలు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ హక్కులు, అవకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే సంఘటిత పోరాటమే మార్గమని,ప్రతి గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుమాధవ్,నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు పొదిల శోభ, మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, కోశాధికారి సుంకోజు దామోదర్ తదితరులు ప్రసంగించారు.బీసీ సంక్షేమానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.బీసీ వర్గాల ఐక్యత,యువత భాగస్వామ్యంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించడంతో పాటు, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నేతలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షుడు పచ్చుంటి రాము, మెదక్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పోచమ్మల గణేష్,ఉపాధ్యక్షుడు చింతల శేఖర్, ప్రగతి ధర్మారం గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానెగల్ల రామకృష్ణ, నర్సింగ్ గ్రామ సర్పంచ్ మల్లేశం గౌడ్,అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కన్నగారి యాదగిరి,ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దేవుని రంజిత్,చింతల నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు తావు లేకుండా గ్రామాల అభివృద్ధి జరగాలి

**చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు..**
**మేజర్ పంచాయతీలకు రూ.10లక్షల ఎస్డిఎఫ్ నిధులు..**
**వివక్ష చూపితే అభివృద్ధికి ఆటంకం..**
**దేశంలోనే కొడంగల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం..**
**సర్పంచుల సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**







**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్24 (సూర్యరేఖ)** ఎన్నికల సమయంలోనే ఇక రాజకీయాలు లేవు, పార్టీలు పంతాలు వద్దు ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయని రాజకీయాలకు తావు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని,గ్రామాలు అభివృధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివక్ష చూపితే అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. బుధవారం కోస్గిపట్టణంలోని ఓఫంక్షన్ హాల్ లో కొడంగల్ నియోజకవర్గంలో నూతనంగాఎన్నికైన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై నియోజకవర్గంలోని 8మండలాలకు చెందిన182 మంది కొత్త సర్పంచులు అందరినీ సీఎం శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన ప్రసంగించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని నిర్మించాలి, దేశ పునాదులు గ్రామాల్లోనే ఉన్నాయి..వారి స్ఫూర్తిని కొనసాగించాలని కొత్త సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం..ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన.. నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ ఎక్కువ సమయం ఇవ్వలేక పోయినా..నియోజకవర్గ కార్యకర్తలకు స్థానికంగా ఉన్న మండల పార్టీఅధ్యక్షులు అందుబాటులో ఉంటున్నారు. తెలంగాణలోనే కోడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి..నేను ఎక్కడున్నా.. నిరంతరం మిమ్మల్ని గమనిస్తుంటాను.నా సోదరుడిని ప్రత్యేకంగా మీ సమస్యలు తీర్చేందుకే ఎలాంటి పదవిలేకుండ నియోజకవర్గంలో అందుబాటులో ఉంచాను. 2009లో ఇక్కడి నుంచి నన్ను ఎమ్మెల్యే గెలిపించారు.మళ్ళీ కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాను. కొడంగల్ నియోజకవర్గం దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్ది,ఇక్కడి ప్రతితండాకుగుడి బడి, నీళ్లు,అన్న బియ్యం ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం. ఈ ప్రాంతంలోచదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక వాడ ఇంట్రెస్ట్ యల్ పార్క్ ఏర్పాటు చేసుకుందాం.. రాష్ట్రంలో కొడంగల్ నియోజకవర్గం ఒక రోల్ మోడల్ కావాలి.ప్రతి పౌరుడు మన కుటుంబ సభ్యుడే. అందరినీ కలుపుకుపోదాం..అండగా నిలుద్దాం.. అందరూ కావాల్సినవాళ్లే.పెద్ద హోదాలో ఉన్నప్పుడు హుందాగా వ్యవహరించాలి.. గ్రామాల్లో కక్షపూరిత వాతావరణం ఉండొద్దు. నాణ్యమైన సేవలు అందించాలి.నేను మీకు పూర్తి సమయం ఇవ్వక పోయినా..ఇక్కడ ఏంజరుగుతుందో నాకుతెలుసు.ఏ పార్టీ నాయకులైన వాళ్ళ పేర్లు తెలుసు. కొడంగల్ నా కుటుంబం.ప్రాణ సమానం.. 2018లో ఇక్కడ కుట్ర జరిగి నేను ఓడిపోయినా.. మల్కాజ్ గిరిలో ఎంపీగా నిలబడితే ఈ ప్రాంత ప్రజలు అక్కడికి వచ్చి ఓటర్లకు దండం పెట్టి నన్ను ఎంపీగా గెలిపించారు.మీ ఆశీర్వాదంతోనే సేవ చేసే భాగం కలిగింది.ఇంత గొప్ప పదవి వచ్చేది లేదు..ఇచ్చేది లేదు..ఇంజనీరింగ్ చదివిన యువత సర్పంచి ఎన్నికల్లో పోటీ చేశారు.చిన్న గ్రామపంచాయతీలకు 5 లక్షలు,మేజర్ పంచాయతీలకు రూ.10 లక్షల ఎస్.డీ.ఎఫ్. నిధులను కొత్త సంవత్సరంలో ఇచ్చే బాధ్యత నాది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులకు ఇవి అదనం.ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోక పోవచ్చు.కొత్త సర్పంచుల గౌరవం నిలబెట్టేందుకే ఎస్.డీ.ఎఫ్. నిధులు మంజూరు చేస్తున్నాం.. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోండి.ప్రజలకు మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోండని సీఎం తెలిపారు.అధికారంలోకి వచ్చి పదేళ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు ఇచ్చాం. రాష్ట్రంలో 3 కోట్ల10 మందికి సన్న బియ్యం ఇస్తున్నాం.ఇంకా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇచ్చిప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఇచ్చే బాధ్యత నాది..కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో రేషన్ కార్డులు లేని వారి పేర్లు,ఉచిత కరెంటు లేని వారి పేర్లు,రైతు భరోసా రాని రైతుల పేర్లురాసుకుని ఇస్తే అర్హులైన అందరికీ ఆయా పథకాలను అందిస్తాం..బస్సుల్లో మహిళలకు కండక్టర్ బస్ చార్జీ అడిగితే నా పేరు చెప్పండి.మా అన్న సీఎంకు చెప్తాం.మీ నౌకరి ఊడుతుంది అని చెప్పండి.బస్సులో శ్రీశైలం యాదగిరి గుట్ట,వెళ్తారో వెళ్లండి.సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి దర్శనాలు చేసుకోండి. నెలకు ఒకసారి తల్లిదండ్రులను పలకరించి రండి అని ఆయన మహిళలకు సూ చించారు.కోటిమంది ఆడ బిడ్డలకు సారే పేరిట చీర ఇస్తునాం..ఇంకా ఎవరికైనా చీర అందకపోతే ఇవ్వాలని అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన వేదిక మీద నుంచి సీఎస్,కలెక్టర్లను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో 25 వేల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠశాలలో అల్పాహారం,మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. రాష్ట్ర మొత్తం అన్ని ప్రభుత్వపాఠశాలల్లో ఇలాగే టిఫిన్ మధ్యాహ్న భోజనం పెట్టి మంచి చదువు చెప్పిస్తాం.నాణ్యమైన విద్య,వసతులు,భోజనం అందిస్తేనే చదువుపై ఆసక్తి ఉంటుంది.ఇప్పుడు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులతో పాటు పాలమూరు రంగా రెడ్డి ఎత్తి పోతల పనులు చేసుకుంటున్నా.2014లో తెచ్చిన జీవో 69ను మంజూరు చేయిస్తే గత ప్రభుత్వం తొక్కి పెట్టింది.చివరకు ఆప్రాజెక్టు సాధన సమితి ఏర్పాటు చేసి గొంతెత్తి నినదించింది.ఇప్పుడు తాము ఆ ప్రాజెక్టును ప్రారంభించుకుం టుంటే కోర్టులో కేసులు వేసిఅడ్డుప డుతున్నారు. మక్తల్, నారాయణపేట కొడంగల్,ఎత్తి పోతల పథకంభూసేకరణలో ఎకరాకు14లక్షలు సరిపోవడం లేదని మంత్రి శ్రీహరి వచ్చి అడిగి ఎకరాకు18 లక్షలు ఆశిస్తున్నారని చెబితే తాను ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసు కున్నానని క్యాబినెట్ ఆమోదంపొందింది అని సీఎం తెలిపారు.ఇప్పుడు 96 శాతం రైతులు ఒప్పుకుని భూములు ఇస్తున్నారన్నారు.

**-పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలే దు..**

గత పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, తొడుక్కోవడానికి చెప్పులు,వేసుకోవడానికి బట్టలు లేని వాళ్లకు వేల కోట్ల ఆస్తులు వచ్చాయి తప్ప పాలమూరుకు నీళ్లు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.పడావు పెట్టిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పనులు మొదలయ్యేలా చర్యలు చేపట్టాం. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శనిఉన్న ట్లు పదేళ్లలో వాళ్లు చేసిన అప్పులు మన ముందు ఉన్నాయి.నా కోపాన్ని దృష్టిలో పెట్టుకుని పగ సాధించాలనుకుంటే రాష్ట్రానికి నష్టంజరు గుతుందని ఊరుకున్నా. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా అంటున్నాడు.. 2029ఎన్ని కల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 87సీట్లతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసు కొస్తా 150 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100 కు పైగా స్థానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసు కొస్తా రాష్ట్రంలో మరోసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని..ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...తన 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలా స ర్పంచులను స్వయాన సీ ఎం సన్మానించడాన్ని చూడలేదు అన్నారు.మీరంతా అదృష్టవంతులు అన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మె ల్యే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్, నారాయణపేట ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్,రెవెన్యూ కలెక్టర్ శ్రీను కాడ అధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,కుంభం శివకుమార్‌రెడ్డి, నారాయణపేట, వికారాబాద్ జిల్లా డీ ఎ స్పీలు, కొడంగల్ నియోజకవర్గంలో ని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీఅ ధ్యక్ష కార్యదర్శులు తదితరులు పా ల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

**నాగల్ గిద్ద,డిసెంబర్24(సూర్యరేఖ)** నూతనంగా ఎన్నికైన సర్పంచులతో పాటు ఉపసర్పంచ్,లు వార్డ్ మెంబర్లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కవిత నారాయణజాదవ్ ప్రమాణస్వీకరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.దీంతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబరీష్ గడ్డే,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సచిన్ పటేల్,సీనియర్ నాయకులు నారాయణజాదవ్



గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా జర్నలిస్టులకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ సొసైటీ చైర్మన్ కేసర వెంకటేశ్వర్ రెడ్డి



**ఖమ్మం,డిసెంబర్24 (సూర్య రేఖ)** :కల్లూరు మండల పరిధిలోని కొర్ల గూడెం మాజీ సొసైటీ చైర్మన్ కేసర వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ జర్నలిస్టులకు దుస్తుల పంపిణీ చేశారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సేవలకు సేవలు అందించే జర్నలిస్టులకు అభినందించారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో నారాయణపురం గ్రామపంచాయతీ నుంచి ఏకగ్రీవంగా వార్డు సభ్యులుగా గొల్లమందల రవికాంత్ లను కల్లూరు మండలం రిపోర్టర్లు సన్మానించారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి నిత్యం ప్రజల మధ్యదే ఉంటూ వారికి సహాయం అందించాలని,రవికాంత్ కు విలేకరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వేము రాంబాబు,ధర్నాసి బాలరాజు,దాసరి డేవిడ్ రాజు,ఉబ్బన చంటి,రాథోడ్ శ్రీనివాస్,ఖమ్మంపాటి మల్లేశ్వరరావు,గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## నీలాద్రి దేవాలయంలో కోటి పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఖమ్మం,డిసెంబర్24(సూర్య రేఖ) :** నీలాద్రి దేవాలయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు అన్నారు.పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల సహకారంతో నీలాద్రి గుడిలో కోనేటి పునః నిర్మాణం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.నీలాద్రి గుడిలో స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం నీలాద్రి అటవీ ప్రాంతంలో కోతులు,ముగ జీవాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు ఆహారం అందించారు.శ్రీనివాసపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పరిశీలించారు.

## సరైన వాహన ధ్రువపత్రాలు లేక కుటుంబ సభ్యులతో నడి రోడ్డుపై నిరీక్షణ..



**మందమర్రి,డిసెంబర్24(సూర్యరేఖ)** పట్టణంలోని కేకే 2టోల్ గేట్ వద్ద బుధవారం జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకై నిర్వహించిన నాకబందిలో బాగంగా మంచిర్యాల రోడ్డు వైపు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా, బెల్లంపల్లి రోడ్డు వైపు సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులు పోలీసులు ఎప్పుడూ వెళతారా అని గంటల కొద్దీ నిరీక్షించారు.సరైన వాహన ధ్రువపత్రాలు ఉంటే పోలీసులకు చూపెట్టి నేరుగా వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ సరైన డాక్యుమెంట్ లు లేకపోవడంతో పోలీసులు ఎక్కడ భారీ జరిమానా విధిస్తారోననే భయంతో వీరితో పాటు వారి కుటుంబ సభ్యులను మండుటెండలో ఇక్కట్ల పాలు చేశారు. ప్రత్యమ్యాయంగా వేరే రహదారి లేని మూలంగా గంటల కొద్దీ రోడ్డుపై కుటుంబ సభ్యులతో కలిసి నిరీక్షించారు.దీంతో ఇన్సూరెన్స్,ఫిట్‌నెస్,హెల్మెట్, పర్మిట్ డాక్యుమెంట్లు,నంబరు ప్లేట్ లేని వాహనాలు, మద్యం సేవించి కొందరు ఇలా రోడ్డుపై వాహనాలు బారులు తీరాయి.లక్షలు వెచ్చించి వాహనాలు కొనుగోలు చేస్తున్న యజమానులు తమ వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోకపోవడంతో గంటల తరబడి రోడ్డుమీద నిలిచిపోవలసిన దుస్థితి నెలకొంది. వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని పోలీసు అధికారులు పదే పదే సూచిస్తున్నప్పటికీ వాహన యజమానులు నిర్లక్ష్యం చేస్తున్నారు.ఫలితంగా వారు ఇబ్బందుల పాలవుతూ వెంట వచ్చిన కుటుంబ సభ్యులను సైతం ఇక్కట్ల పాలు చేస్తున్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** జిల్లా ప్రజలకుజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు.జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సహాయార్థంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# కార్మికులకు మద్దతు తెలుపని ఐఎన్టియూసి, హెచ్ఎంఎస్,టీబీజీకేస్ కార్మిక సంఘాలు

**గుర్తింపు సంఘంపై ఆరోపణలు మానుకోవాలి..**
**ఏఐటీయూసీ నాయకులు**




**మందమర్రి,డిసెంబర్24(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులందరూ సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తే,గనుల వద్ద కార్మికులకు మద్దతు తెలుపని ఐఎన్టియూసి, హెచ్ఎంఎస్, టీబీజీకేస్ కార్మిక సంఘాలు ఏఐటియుసి గుర్తింపును ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,లు మండిపడ్డారు.పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...సింగరేణికి సంబంధంలేని కార్యక్రమాలకు కోట్ల నిధులు కేటాయిస్తూ,ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుపుకునే సింగరేణి ఆవిరావే వేడుకలకు నిధులు లేవని కార్మికుల పండుగను జరుపకపోవడం అన్యాయమని సింగరేణి యాజమాన్యం కార్మికులను నిరాశపరిచిందని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తు సింగరేణి డే సెంట్రల్ ఫంక్షన్ నిర్వహించక పోవడంతో కార్మికులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు డివిజన్లు ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందిన ఐఎన్టియుసికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు.సింగరేణి వేడుకలను కార్మికులంతా వ్యతిరేకిస్తే ఐఎన్టియుసి నాయకులు యాజమాన్యంతో కలిసి సంబరాలలో పాల్గొన్నారనీ వారు విరుచుకుపడ్డారు.ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టియుసికి వీరికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి బకాయి పడ్డ 40 వేల కోట్లను వెంటనే ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా అనవసరమైన ప్రకటనలు చేయడం మానుకుని కార్మికులకు ఉపయోగపడే పోరాటాలు చేయాలని హితవు పలికారు.ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో హక్కులు సాధించిందని,కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘ మేదో కార్మికులకు తెలుసని,ఏవైనా సమస్యలు పరిష్కారం కాకుంటే సమస్యలు పరిష్కారానికి సంఘాలన్నీ ఒకటి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు గోపతి సత్యనారాయణ,బాణయ్య,ముల్కల వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్ శర్మ,మర్రి కుమార్, సంజు కుమార్,కే.ఓదెలు యాదవ్,సూరమల్ల వినయ్,ప్రేమ్ లాల్,బుక్కే రాజేందర్,బుక్కె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏసుప్రభు బోధనలు ప్రపంచానికే మార్గదర్శకం







**రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు**
**అప్పరెడ్డిగూడెం భీమయ్య**

**రాజేంద్రనగర్,డిసెంబర్24(సూర్యరేఖ)**ఏసుప్రభు బోధనలు ప్రపంచానికి మార్గదర్శకమని ఆచరణీయమని రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు అప్పరెడ్డిగూడెం భీమయ్య అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అప్పరెడ్డిగూడెం భీమయ్య మాట్లాడుతూ...మనిషి జన్మ సార్థకం కావాలంటే ఏసు బోధించిన ప్రేమ సమానత్వం బాటలో నడవాలన్నారు.మనిషి పుట్టినప్పుడు శ్వాస ఉంటుందని మనిషి పోయిన తర్వాత పేరు మాత్రమే ఉంటుందన్నారు.అందర్నీ ప్రేమించడం అందరిని సన్మార్గంలో పెట్టడం ఏసు బోధించిన బోధనల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు.ఏసు మార్గం చదువు సంస్కారాన్ని నేర్పిస్తుందని శాంతి సమానత్వం ప్రేమను పంచుతుందన్నారు.అందుకే ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం క్రిస్టియన్స్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు,

# క్రెడా ఆధ్వర్యంలో సర్పంచులకు ఘనంగా సన్మానం



**కామారెడ్డి,డిసెంబర్24(సూర్యరేఖ)**గ్రామాలు కలలుగన్న స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని సర్పంచ్,లుగా ప్రజా సేవకులుగా,గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నుకోవడం జరిగింది గ్రామపంచాయతీ అనంగానే నేనే పెద్ద అన్ని నేను చెప్పిందే నడవాలి. ఎవరు నాకు ఎదురులేరు అన్ని నేనే అనుకుంటే పొరపాటే మీ భుజస?ందాలపైన గ్రామ ప్రజలు బరువు బాధ్యతలు గౌరవం మర్యాద అధికారం కట్టబెట్టడం జరిగింది. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రథమ పౌరులు అనగానే నేనే పెద్ద అని కాకుండా గ్రామానికి మొదటి సేవకునిగా ఉంటానని గ్రామంలో అందరూ నా కుటుంబ సభ్యులేనని అందరూ నాకు సమానమేనని నేను అందర్నీ కలుపుకొని కలిసి ముందుకు నడుస్తానని గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని ఎవరైతే అనుకొని ముందుకు వెళ్తారో...వారు ముందు ముందుకు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉంటారని అందరి మన్ననలు పొందుతారని కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ క్రెడా సన్మాన కార్యక్రమంలో నూతన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రెడా కార్యవర్గం గౌరవ సభ్యులు అందరూ ప్రేమతోని హృదయపూర్వకంగా నూతనంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నక్క మల్లేశం సర్పంచులు రవి తేజగౌడ్,సంజీవరెడ్డి,సదర్ నాయక్,కృష్ణాజి రావు, నరేష్,శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ శ్రావణ్ గౌడ్,వార్డు సభ్యులు ఎల్లారెడ్డి,విట్టల్ శ్రీనివాస్,నరేష్ రెడ్డి,బాలు నాయక్ లింగారెడ్డి, దశరథ నాయక్,నూతన ప్రజాప్రతి నిధులకు.. క్రెడా అధ్యక్షులు నర్సాగౌడ్ ఉపాధ్యక్షులు దేవదాస్ కార్యదర్శి రామచంద్రనాయక్ కోశాధికారి రాజలింగం,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..



**రామయంపేట,డిసెంబర్24 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన దమ్మయ్యగారి భానుచందర్ పోలీస్ స్టేషన్ లో పిటిషన్ దాఖలు చేశారు.ఈ నెల 17న ఉదయం సుమారు 9:30 గంటలకు తన మామ అయిన దమ్మయ్య గారి రాజు (49)వృత్తిరీత్యా వడ్రంగి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు.తాను నర్సంపల్లి గ్రామంలో వడ్రంగి పని ఉందని తన సోదరికి చెప్పి ఏపీ10 ఏసీ 6445 నంబర్ గల చేతక్ పై ఇంటి నుండి బయలుదేరి వెళ్ళారని తెలిపారు.అదే రోజు రాజు అక్కడి నుండి తిరిగి వస్తుండగా,ఉదయం సుమారు 10:30 గంటలకు సుతార్పల్లి గ్రామ పరిధిలో అతనికి మూర్ఛ వచ్చి తన చేతక్ వాహనాన్ని నియంత్రించలేక రోడ్డుపై పడిపోయారని పేర్కొన్నారు.దీనివల్ల అతని తల,కన్ను,చేతులకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.అప్పుడు నర్సంపల్లి గ్రామస్తులు 108అంబులెన్స్కు ఫోన్ చేయగా పోలీసులు కూడా అక్కడికి వచ్చి ఈ విషయాన్ని అతనికి తెలియజేసి రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు. అప్పుడు అతను ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు తెలిపారు.అతని కుటుంబస్థులు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చూడగా అతని తల,కన్ను చేతులకు గాయాలైనట్లు గమనించామని పేర్కొన్నారు.డాక్టర్లు అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట లేదా ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లమని సలహా ఇచ్చారని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు బుధవారం 24న ఉదయం సుమారు 5 గంటలకు మరణించాడని తెలిపారు.ఫిర్యాదుదారుడు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన సర్పంచ్ గట్టు సుశీల



**రామయంపేట,డిసెంబర్24 (సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన జము ఎల్లవ్వ రామాయంపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ బస్సు కింద పడి తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.అట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గట్టు సుశీల కుమారుడైన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం మృతురాలు కుటుంబానికి సర్పంచ్ గట్టు సుశీల చేతుల మీదుగా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందజేసినందుకు గట్టు సుశీలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు మ్యదరి సిద్దరాములు,కొంతలపల్లి రాములు,కుంటి సునీత,శంకర్ బాబు కొంతలపల్లి నరేష్,మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్24 (సూర్యరేఖ)** ప్రభుత్వ విద్యా సంస్థలలో అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యార్థులు చేసిన అల్లికలు, కళాకృతులను పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ...పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని,ఏకాగ్రతతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నా బిడ్డ ఎవరో తెలుసా..? మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక



ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.

## నా బిడ్డ ఎవరో తెలుసా? మైసా గ్లింప్స్‌లో అదరగొట్టేసిన రష్మిక

ఈ ఏడాది బాక్సాఫీస్‌ను రప్ప రప్పా ఆడించేసింది రష్మిక మందన్నా.. తను హీరోయిన్‌గా నటించిన ఛావా, థామా, కుబేర, ద గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలు వందల కోట్లు రాబట్టాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ మైసా అనే లేడీ ఓరియంటెడ్ ఫిలిం చేస్తోంది. బుధవారం (డిసెంబర్ 24న) ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది.. నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది.. దాని ఊపిరి మోయలేక, అగ్గే బూడిదైంది.. మండుతున్న నా బిడ్డని సూడలేక.." అన్న సంభాషణతో వీడియో మొదలైంది. నా బిడ్డను సంపలేక సావే సచ్చిపోయింది.. నా బిడ్డ ఎవరో తెలుసా.. అంటూ రష్మికను పవరల్‌ఫుల్ లేడీ వారియర్‌గా చూపించారు. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిలింస్ నిర్మిస్తోంది. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2026లో విడుదల కానుంది.






## దండోరా' సెన్సార్ రిపోర్ట్.. బూతు పదంతో సహా 15 మార్పులు!

రవికృష్ణ, నవదీప్, నందు, మనికా చిక్కాల, బింధు మాధవి, రాధ్య, అదితీ భావరాజు, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సినిమా చూసిన సెన్సార్ సభ్యులు ఓ బూతు పదంతో సహా మొత్తంగా 15 మార్పులు సూచిస్తూ యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేశారు. 2.16 గంటల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇందులో వాడిన కొన్ని బూతు పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించారు. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితనమి పేర్కొనాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రిలీజ్‌కు ముందే బిజినెస్‌ను పూర్తి చేసుకోవటం విశేషం. చిత్రాన్ని నైజాంలో మైత్రీ మూవీస్ సంస్థ రిలీజ్ చేస్తుంటే.. ఆంధ్ర, సీడెడ్, కర్ణాటక ఏరియాల్లో ప్రైమ్ షో రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో 200కు పైగా థియేటర్స్‌లో సినిమాను అథర్వణ భద్రకాళి పిక్చర్స్ గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో అయితే నిన్ననే(డిసెంబర్ 23) ప్రీమియర్స్ పడ్డాయి.




## జపాన్‌లో 'యానిమల్' సినిమా

జపాన్‌లో ఇండియన్ సినిమాలు సత్తా చాటుతున్నాయి. ఇప్పటికే బాహుబలి మొదలుకొని కల్కి , ఆర్‌ఆర్‌ఆర్, దేవర వరకూ జపాన్‌లో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకొన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 'యానిమల్' సినిమా విడుదల కానుంది. 2023లో విడుదలైన ఈ మూవీ ఇండియాన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక నటించారు. సందీప్ రెడ్డి మునుపటి దర్శకత్వం వహించిన కబీర్ సింగ్ మాదిరిగానే, 'యానిమల్' మూవీపై కూడా విమర్శలు వచ్చాయి. అయితే, ప్రేక్షకుల నుండి ఆదరణ లభించింది. ఆ ఏడాదలో అత్యంత చర్చనీయాంశమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు జపాన్ సినిమా మార్కెట్‌ను యానిమల్ టార్గెట్ చేస్తుంది. 2026 ఫిబ్రవరి 13న ఈ మూవీ విడుదల కానున్నట్లు టీ-సీరిస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. బాక్సాఫీస్ కలెక్షన్స్ ట్రేడ్ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ కూడా తన సోషల్ మీడియాలో ఈ ప్రకటనను పంచుకున్నారు. యానిమల్ జపాన్‌కు చేరుకుందంటూ పేర్కొన్నారు.



## విక్రాంత్ , చాందినీ చౌదరి సంతాన ప్రాప్తిరస్తు.. రెండు ఓటీటీల్లోనూ సూపర్ రెస్పాన్స్..!

విక్రాంత్ చాందినీ చౌదరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు'.సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవంబర్ 14న రిలీజై మంచి రెస్పాన్స్ రాబట్టుకుంది. రీసెంట్‌గా డిసెంబర్ 19 నుంచి ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో,జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఓటీటీలో కూడా అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తెలుగు సినిమాల్లో నవంబర్ 1 ర్యాంకింగ్‌లో నిలిచినట్టు మేకర్స్ ప్రకటించారు. అంతేకాదు అమెజాన్ ప్రైం వీడియో ఇండియాలో టాప్ 10లో నిలిచింది. కథ, సంగీతం, నటీనటుల పర్‌ఫార్మెన్స్‌కు పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందడమే కాకుండా సోషల్ మీడియాలో కూడా సూపర్ బజ్ నడుస్తోంది. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం, వెన్నెల కిషోర్, మురళీ ధర్ గౌడ్ కీలక పాత్రల్లో నటించారు. చైతన్య (విక్రాంత్) ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. అతడు ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి)ని చూసి ప్రేమలో పడతాడు. వీరి ప్రేమను కళ్యాణి తండ్రి ఒప్పుకోకపోవడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా ఓ బిడ్డను కనేస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించి చైతన్య ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. అయితే పరీక్షలు చేయించుకోగా చైతన్యకు ఓ సమస్య ఉందని తేలుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది.. ఇంతకీ ఇద్దరికీ పిల్లలు పుట్టారా.. లేదా అనే నేపథ్యంలో సాగే కథ అందరినీ ఇంప్రెస్ చేస్తూ సాగుతుంది.



## ప్రభాస్ రాజాసాబ్‌కు లాంగ్ రన్‌టైం ఫిక్స్.. మరి ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా..?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న చిత్రం రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజికల్ ఆల్బమ్ నుంచి మరో సాంగ్ వస్తోంది. కాగా ఇప్పుడు రాజాసాబ్ రన్‌టైం టాపిక్ ఆసక్తికరంగా మారింది. కొన్ని సినిమాలకు కథానుగుణంగా లాంగ్ రన్ టైం ఫిక్స్ చేస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలి కాలంలో వచ్చిన పుష్ప 2, అవతార్ ౩, ధురంధర్ సినిమాలు ఈ కేటగిరీలోకే వస్తాయి. ఈ సినిమాలు ౩ గంటల 20 నిమిషాలు అంతకంటే ఎక్కువ రన్‌టైంతో ఉన్నాయి. ఇదే లైన్‌లో ప్రభాస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. రాజాసాబ్ మేకర్స్ లాంగ్ రన్‌టైంకే ఎక్కువ ఆసక్తి చూపించారని ఇన్‌సైడ్ టాక్. ఫిలింనగర్ సర్కిల్ కథనాల ప్రకారం రాజాసాబ్ రన్ టైం 3 గంటలు ఉందట. మారుతి టీం టైటిల్స్,క్రెడిట్స్‌తో కలిపి ఈ రన్‌టైం ఫిక్స్ చేసినట్టు టాక్. అంటే మరీ సాగదీసిన ఫీలింగ్ అనిపించదని.. ఇంతకంటే ఎక్కువ రన్‌టైం ఉన్న సినిమాలను చూస్తే అర్థమవుతోంది. రన్ టైం విషయంలో యాక్షన్ ప్యాక్‌డ్ సినిమాల ట్రెండ్‌తో పోలిస్తే రాజాసాబ్ హార్రర్ కామెడీ కావడం.. గ్లామరస్ కోటెంట్‌తోపాటు రొమాన్స్, సాంగ్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో ఉండే రన్‌టైంను సంక్రాంతి సీజన్‌కు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,